# మళ్లీ దూకుడుపెంచిన హైడ్రా



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

-10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో పర్యటన

-12, 13 తేదీల్లో అమెరికాలో టూర్



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించ నున్నారని మిస్రీ తెలిపారు.


2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీలు సంచలనంగా మారాయి. దీంతో, తాజా పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసారు. గీత దాటవద్దని.. ఏ సమస్య ఉన్నా తమ వద్దకు రావాలని సూచించారు.

# సమస్యలపై నేరుగా తన వద్దకే రాండి

## ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

## మాయమాటలు చెప్పి మోసం


2వ పేజీలో...

### ఫిర్యాదు చేయటానికి వస్తే లొంగదీసుకున్నాడు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని మాయమాటలతో నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యువతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది.


4వ పేజీలో...

# ఓటర్ల జాబితాలో అవకతవకలు

## ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7 : ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోం దన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్య యనం చేశామని, ఎన్నో అవక తవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన (ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియా తో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువుగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు.

# 9,700 మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు!


2వ పేజీలో...

# డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు



ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

రాష్ట్ర మంత్రుల పనితీరుపై

# చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

## ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7 : రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు.


3వ పేజీలో...

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 7: మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు.ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు.


2వ పేజీలో...

# పక్కా ప్లాన్‌తో.. నారాలోకేష్

- సామాన్య గిరిజనులపై దాడులు

- ఇన్‌ఫార్మర్ నెపంతో వరుసగా హత్యలు


2వ పేజీలో...

# ప్రతీకారేచ్ఛలో.. మావోయిస్టులు

రాయపూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారా అన్న అనుమానం కలుగుతోంది. తమ అనుపానాలు పోలీసులకు ఎలా చేరుతున్నాయన్న కక్షలో అనుమానం ఉన్న వారిని మట్టుపెడుతున్నారు. ఇది వారిలో ఫ్రస్టేషన్‌కు కారణంగా చెప్పకోవాలి.

వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హెూలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.



కావాలని రేవంత్ నిర్ణయించారు. అందులో ముందుగా సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసారు. తాను చెప్పదలచుకున్నది స్పష్టం చేసారు. కొందరు ఎమ్మెల్యేలు తమ వాదన వినిపించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. కుల గణన నివేదిక.. తాజాగా అసెంబ్లీ తీర్మానాల గురించి పార్టీ అధి నాయకత్వానికి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు గురించి వివరించనున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చేలా కొత్త నిర్ణయాల దిశగా కాంగ్రెస్ నాయకత్వం ప్రణాళికలు సిద్దం చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే పీసీసీ చీఫ్ పదవి బీసీ వర్గానికి ఇవ్వగా, తాజాగా డిప్యూటీ సీఎం పదవి సైతం బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో భట్టి మాత్రమే డిప్యూటీ సీఎంగా ఉండేలా హైకమాండ్ నిర్ణయించింది. కాగా, బీసీల కేంద్రంగా రాష్ట్రంలో రాజకీయం మారుతోంది. బీజేపీ సైతం బీసీ సీఎం నినాదంతో ముందుకు వచ్చింది. బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు సైతం బీసీకే ఇస్తారని సమాచారం. దీంతో, బీసీ వర్గానికి చెందిన వారికి డిప్యూటీ సీఎంగా డిప్యూటీతో పాటుగా అవకాశం ఇవ్వాలనే ప్రతిపాదన ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కోసం రేవంత్ హైకమాండ్ తో చర్చలు చేస్తున్నారు. ఈ క్రమంలో బీసీలకు డిప్యూటీ సీఎం పదవి పైన తుది నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది. బీసీకి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని నిర్ణయిస్తే ముదిరాజ్ వర్గానికి కేటాయిస్తారని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో మంత్రివర్గంలో కొత్తగా అవకాశం ఇచ్చే వారి విషయం లోనూ ఇప్పటికే ఒక స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. పీసీసీ కొత్త కార్యవర్గం సైతం దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. ఇక, స్థానిక సంస్థల ఎన్నికల పైన ఈ వారంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ సమయంలో హైకమాండ్ తో రేవంత్ చర్చలు కీలకంగా మారుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో తెలంగాణలో రాజకీయంగా ఆసక్తి కర నిర్ణయాలకు అవకాశం ఉందని పార్టీలో ప్రచారం జరుగుతోంది.

## మాయమాటలు చెప్పి మోసం

**మొదటిపేజీ తరువాయి...**

ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 31 ఏళ్లు ఉన్న బాధిత యువతి ఓ కేసులో డబ్బులు వచ్చేలా చూడాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఉన్న సుధాకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఆమెతో మాటలు కలిపాడు. ఆ మహిళతో పరిచయం పెంచుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆమెను తన ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరుచుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే పెళ్లి విషయం మాట్లాడుదామని, తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని భార్యలేని సమయంలో ఇంటికి రప్పించి అత్యాచారం చేశాడు. ప్రతిసారి ఏదో ఒకలా ఆమెకు మాయమాటలు చెప్పి తన లైంగిక వాంఛలను తీర్చుకుంటూ పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాధితురాలు గర్భం దాల్చడంతో తన నిజస్వరూపం బయటపెట్టాడు. అప్పటికే తనకు పెళ్లి జరిగిందని అబార్షన్ చేయించుకోమని సలహా ఇచ్చాడు. అంతే కాకుండా అబార్షన్‌కు ఒత్తిడి చేసి ఆమెతో మాత్రలు బలవంతంగా టాబ్లెట్లు మింగించాడు. మరోసారి యువతి ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. ఆ తర్వాత మరోసారి ఆమెను ఇంటికి పిలిపించుకుని దాడి చేశాడు. అంతటితో ఆగకుండా తన భార్య సింధూజ, స్నేహితుడి కళ్యాణ్ గౌడ్‌లతో కలిసి ఆమెపై దాడి చేయించాడు. చివరికి తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇక ప్రస్తుతం సీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసుయలు వెల్లడించారు. అలానే సుధాకర్‌రెడ్డి భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్ గౌడ్‌లపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: తెలంగాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు పలు సంస్థలు ముందు కొచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 500 ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సెంటిలియాన్, హెచ్‌పీ రోబోటిక్స్ సంస్థల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపన, పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి నమ్మకం కలిగించే విధంగా పారిశ్రామిక విధానాలు రూపొందిస్తు న్నామన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకూ పరిశ్రమలు విస్తరించాల్సిన అవసరం ఉ ందన్నారు.

## పక్కా ప్లాన్‌తో.. నారాలోకేష్

**మొదటిపేజీ తరువాయి...**



రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసి.. డిఫెన్స్ పరికరాల తయారీ యూనిట్లు నవ్యాంధ్రకు వచ్చేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయి విద్యారంగంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం, న్యూ ఎడ్యుకేషన్ పాలసీపై డిస్కస్ చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరపున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది. ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయినా ఇప్పటివరకు తనను ఎందుకు ప్రత్యేకంగా కలువలేదని అడిగారు. ఫ్యామిలీతో ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ కూడా సూచించారు. ఇలా ప్రయారిటీ ఇస్తున్న నేపథ్యంలో లోకేశ్ ఢిల్లీ పర్యటన చర్చనీయాంశం అవుతోంది. అంతే కాదు హస్తిన టూర్‌లో లోకేశ్ ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయ్యారన్న టాక్ పొలిటికల్ డిస్కషన్ పాయింట్ అయింది. ఢిల్లీలోని సీఎం చంద్రబాబు అధికార నివాసంలో ప్రశాంత్ కిశోర్, లోకేశ్ భేటీ రెండు గంటల పాటు సాగిందని చెబుతున్నారు. ఏపీ రాజకీయాలపై చర్చించుకున్నారని అంటున్నారు. ఏపీలో ఎనిమిది నెలల కూటమి పాలనపై పబ్లిక్ టాక్ ఎలా ఉందో ఆరా తీశారట లోకేశ్. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుండటంపైనా చర్చ జరిగిందట. ఏపీలో కూటమి ప్రభుత్వం జనంలోకి మరింతగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై లోకేశ్‌కు కొన్ని సూచనలు చేశారట పీకే. టీడీపీ తన అధికారాన్ని మళ్ళీ నిలబెట్టుకోవాలన్నా వైసీపీ పుంజుకోకుండా ఎలాంటి స్ట్రాటజీపై పీకే సజెషన్స్ ఇచ్చారట. తన ఐడియాస్‌ను లోకేశ్‌తో షేర్ చేసుకున్నారట ప్రశాంత్ కిశోర్. లోకేశ్, పీకే భేటీలో తెలంగాణ పాలిటిక్స్ మీద కూడా డిస్కషన్ జరిగినట్లు టాక్. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో టీడీపీ స్కోప్ ఉ ందా..ఏయే జిల్లాల్లో టీడీపీకి పట్టుందనే అంశాలపై ఆరా తీశారట లోకేశ్. రాబోయే రోజుల్లో తెలంగాణ పాలిటిక్స్‌లో కింగ్ మేకర్‌గా ఉండాలని భావిస్తున్న టీడీపీ త్వరలోనే యాక్టివిటీని స్పీడ్ చేయాలనుకుంటుంది. రాబోయే ఉఊఓఅ ఎన్నికల్లో పోటీకి కూడా సైకిల్ పార్టీ ఆసక్తికగా ఉందట. అందులో భాగంగానే పీకేతో భేటీలో తెలంగాణ రాజకీయాలపై ఆరా తీశారట లోకేశ్.

## ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపుతో ఊరట

### గృహరుణ వినియోగదారులకు తగ్గనున్న ఇఎంఐ

ముంబై, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: గృహ రుణ వినియోగదారులకు ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. రెపోరేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో దాని ప్రభావం గృహరుణదారులకు ఊరట కలిగించనుంది. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలోపెట్టకుంటూనే వృద్ధికి ఊతం ఇవ్వాలన్న ఉద్దేశంతో 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీనికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపోరేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. ఐదేళ్ల నుంచి వడ్డీ రేట్లు పెరగడం తప్ప.. తగ్గడం చూడని హోమ్‌లోన్ కస్టమర్లకు ఇది ఊరట కల్పించే అంశమనే చెప్పాలి. ఆ మేరకు ఈఎంఐ తగ్గనుంది. ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు పావు శాతమే అయినప్పటికీ గృహరుణ వినియోగదారులు నెలవారీ చెల్లించే ఈఎంఐలో చాలావరకు తేడా కనిపిస్తుంది. ఉదాహరణకు 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకుంటే... 9 శాతం వడ్డీ అనుకుంటే నెలకు రూ.44,986 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఆ మొత్తం రూ.44,186కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.800 ఆదా అవుతుంది. గృహరుణం తీరడానికి ఇంకా పదేళ్ల సమయం ఉందనుకుంటే 120 నెలలకు రూ.800 చొప్పున దాదాపు రూ.96వేల వరకు మిగులుతుంది. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణ గ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. పై ఉదాహరణనే మళ్లీ తీసుకుంటే.. రూ.50 లక్షల రుణంపై 9 శాతం వడ్డీ రేటు కింద 20 ఏళ్లకు 57.96 లక్షలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో 8.75 శాతం వడ్డీ తగ్గినప్పుడు ఈఎంఐని స్థిరంగా కొనసాగిస్తే.. దాదాపు 10 నెలల గడువు తగ్గుతుంది. దీంతో వడ్డీ మొత్తం 53.6 లక్షలకు తగ్గుతుంది. తద్వారా రూ.4 లక్షలపైనే ఆదా అవుతుంది. కాబట్టి రుణ కాల్యవధి ఆప్షన్‌ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 2025 బడ్జెట్ తర్వాత రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో 6.50 ఉన్న రెపో రేటు 6.25శాతంకి తగ్గింది. ఇది గృహ రుణ గ్రహీతలకు ఉపశమనంగా ఉంటుంది. వడ్డీ రేట్లు, ఈఎంఐలు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఫ్లోటింగ్ రేట్ లోన్ల కింద ఉన్న రుణగ్రహీతలు తక్కువ వడ్డీ రేట్ల నుండి ప్రయోజనం పొందుతారు. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ రేటు తగ్గింపు ప్రయోజనాలను రుణగ్రహీతలకు పూర్తిగా ప్రసారం చేయడానికి కొంత సమయం పట్టవచ్చు, ఇది వారి పాలసీలపై ఆధారపడి ఉంటుంది. తక్కువ రుణ వ్యయాలు రియల్ ఎస్టేట్ మార్కెట్లో గృహ రుణాలకు డిమాండ్‌ను పెంచుతాయని, గృహనిర్మాణాన్ని మరింత సరసమైనదిగా మారుస్తుందని, రంగ వృద్ధిని ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. ఇది గృహ కొనుగోలుదారులు, డెవలపర్‌లకు సానుకూల పరిణామం, ఇది అమ్మకాలు పెరగడానికి, కొత్త ప్రాజెక్ట్ ప్రారంభాలకు దారితీస్తుంది.

## 9,700 మంది యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు!

**- ప్రపంచవ్యాప్తంగా మానవతా సాయం అందిస్తున్న యూఎస్ ఎయిడ్**
**- దాంట్లో 10 వేల మందికిపైగా ఉద్యోగులు**
**- ఆ సంఖ్యను 300 కంటే తక్కువకు కుదించాలని యోచన**
**- ఇప్పటికే పలువురికి టెర్మినేషన్ నోటీసులు**

**మొదటిపేజీ తరువాయి...**

ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నే షనల్ డెవలప్‌మెంట్ (యూఎస్ ఎయిడ్) సిబ్బందిలో 9,700 మందిని ఇంటికి పంపాలనినిర్ణయించారు. ఈ సంస్థలో మొత్తం 10 వేల మంది ఉ ండగా, ఆ సంఖ్యను 300 కంటే తక్కువకుకుదించాలని నిర్ణయించారు. ప్రభుత్వ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆఫ్రికా బ్యూరోలో 12 మందిని, ఆసియా బ్యూరోలో 8 మంది సహా మొత్తం 294 మందిని మాత్రం ఉంచి మిగతా ఉద్యోగులను తొలగించాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయిం చింది. ప్రపంచవ్యాప్తంగా నేరుగా నియమించిన యూఎస్ ఎయిడ్ ఉద్యోగులందరినీ సెలవులో పంపబోతున్నట్టు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అలాగే, విదేశాల్లో పనిచేస్తున్న వేలాదిమందిని వెనక్కి పిలిపించింది. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోనున్నాయన్న ఆందోళన కనిపిస్తోంది. ఇప్పటికే కొందరికి తొలగింపు నోటీసులు అందినట్టు తెలిసింది. యూఎస్ ఎయిడ్ అనేది మానవతా సహాయ సంస్థ. ఇది 2023లో 130 దేశాల్లో సాయం అందించింది. ఇది సాయం అందించిన దేశాలు చాలా వరకు అంతర్యుద్ధాలు, నిత్య సంఘర్షణలతో ఛిన్నాభిన్నమవుతూ తీవ్ర పేదరికంలో ఉన్నవే. సీఆర్ఎస్ నివేదిక ప్రకారం.. యూఎస్ ఎయిడ్ సాయం అందుకున్న వాటిలో ఉక్రెయిన్, ఇథియోపియా, జోర్డాన్, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సోమాలియా, యెమెన్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాలున్నాయి.

## ప్రతీకారేచ్ఛలో మావోయిస్టులు

**మొదటిపేజీ తరువాయి...**



ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితిలోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా సామాన్యులపై కసి తీర్చుకుంటున్నారు. వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారు. దీనికి దళాల సమాచారం పోలీస్‌లకు లీక్ కావడమే కారణమని మావోయిస్టులు భావిస్తున్నారు. అందుకే ఇలా ఊళ్లపై పడి హత్యలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనైనా ప్రజలు తమ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ఉంటారని అనుకుంటున్నారు. మావోయిస్టుల ఇన్‌ఫర్మేషన్ పోలీసులకు అందిస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారందర్నీ కాల్చి చంపుతు న్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుడ్గి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మద్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు. మద్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి అర్ధరాత్రి చొరబడి మావోయిస్టులు పదునైన ఆయుద్దాలతో అతి కిరతకంగా గొంతు కోసి హత్య చేశారు. కుటుంబం సభ్యుల ముందే మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. తమ వారికి ఏ పాపం తెలియదు వదిలి పెట్టాలని వేడుకున్నా విడిచిపెట్టలేదు. వారు కాళ్లావేళ్ల పడినా కనికరించలేదు. రెండు హత్యలు చేసిన తర్వాత మావోయిస్టులు స్పాట్‌లో లేఖలు విడిచి పెట్టి వెళ్లారు. ఈ ఘటనతో బీజాపూర్ ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గిరిజనుల హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గఢ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయిస్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితకబాది హత్య చేశారు. వరుస ఘటనలతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర దండకారణ్యంలో గిరిజన గూడేలు భయంతో వణికి పోతున్నాయి.

## రైతులను బలిపీఠం ఎక్కిస్తున్నారు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డ మాజీ మంత్రి కెటిఆర్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 7: కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి మాజీ మంత్రి కెటిఆర్ విరుచుకుపడ్డారు. అబద్ధపు హామీలతో అధికార పీఠమెక్కి.. రైతులను బలిపీఠం ఎక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 అబద్ధపు హామీలకు ఇప్పటివరకు 420 మంది రైతులు బలయ్యారని అన్నారు. ఈ మేరకు కెటిఆర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. అసమర్థులు అధికార పీఠమెక్కడంతో తెలంగాణ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. రుణమాఫీ, పెట్టుబడి సాయం అందించకపోవడం వల్లే ఈ అనర్థాలకు కారణమన్నారు. చలనం లేని ముఖ్యమంత్రి, బాధ్యత లేని సర్కారు వల్లే మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీని ఆగం చేసి.. పెట్టుబడి సాయానికి పాతరేశారని విమర్శించారు. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చి అన్నదాతల ఆత్మహత్యలను ఆపాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కదుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది ప్రజలు ప్రశ్నించడం నేర్చుకోవాలి. మనకు విదిలిస్తున్న డబ్బులతో అధికా పన్నులు ఏదో ఒక రూపంలో వసూలు చేయక తప్పదని కూడా గుర్తించాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన కారణంగా అభివృద్ధి అన్నది అడుగంటి పోఓతంది. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇప్పుడు ప్రజలు క్షోభ పడుతున్నారు. అబివృద్ధి ఆగిపోతోంది. ఇలాంటి సందర్భంగా అప్పులుపై చర్చ చేసి, అప్పులు చేయకుండా కట్టడి చేయాలి. అదేపనిగా అప్పులు చేస్‌తూ పోతే రాష్ట్రాలు దివాళా తీస్తాయి. జీతాలు కూఆ ఇవ్వలేని దుస్థితి వస్తుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నారు. ఉద్యోగ ఉపాధి లభిస్తుందని అన్నారు. అయితే ఓ కుటుంబం రాజభోగాలు అనుభవించింది. వారి అనుయాయులు పదవులు దక్కించుకున్నారు. భూములు మాయం అయ్యాయి. 7లక్షల కోట్ల అప్పులు చూపారు. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేకుండా పోయింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ధరలు దాడి చేస్తున్నాయి. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు కారణంగా మరింతగా ధరలు దాడిఇ చేస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే భాగ్యం లేని పరిస్థితులు వచ్చాయి. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝుళిపిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించగలిగేలా ఇవన్నీ ఉన్నాయి. కానీ తొలిరోజే రాష్ట్రపతి ప్రసంగాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను పంపితే యాగీ చేస్తున్నారు. ఏ దేశంలో అయినా ఇది సాధారణమే. మనం మాత్రమే మిన్నకున్నాం. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. విపక్షాలుప్రజల సమస్యల కన్నా సొంత ఎజెండాతో పనిచేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. ప్రజలు సొంతంగా ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఈ విధానాలు పోతేనే దేశం బాగుపడుతుందని గుర్తించాలి.



సిద్దిపేట, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## మస్తాన్ సాయి డ్రగ్స్ కేసులో
## రంగంలోకి నార్కోటిక్స్ పోలీసులు




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: విచ్చలవిడిగా డ్రగ్స్ వీడియోలు వైరల్‌గా మారడంతో నార్కోటిక్స్ పోలీసులు రంగంలోకి దిగారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో డ్రగ్స్ వాడకం వీడియోలు భారీగా లభించింది. దీంతో డ్రగ్స్ తీసుకున్న వారి వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరిస్తున్నారు. గతంలోనూ మస్తాన్ సాయి, లావణ్యపై డ్రగ్స్ కేసులు ఉన్నాయి. తాజాగా వీరితో పాటు పార్టీల్లో పాల్గొన్న వారి వివరాలను సేకరిస్తున్నా నార్కోటిక్స్ పోలీసులు. ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకొస్తున్నారు, ఎక్కడ పార్టీలు నిర్వహిస్తున్నారు, ఎంత మంది పాల్గొన్నారు అనే అంశాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే గుంటూరులో రాహుల్ అనే వ్యక్తిని నార్కోటిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. మస్తాన్ సాయి డ్రగ్ పార్టీ వీడియోలో ఉన్న వారందరూ పరారయ్యారు. మస్తాన్ సాయి కేసులో నార్కోటిక్ పోలీసులు నిఘా పెంచారు. నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యువతులను ట్రాప్ చేసి వారి నగ్న వీడియోలు చిత్రీకరించిన తర్వాత వాళ్లను బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడంటూ లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయిని అరెస్ట్ చేశారు పోలీసులు. అయితే ఈ కేసులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మస్తాన్ సాయి ఇంట్లో జరిగిన పార్టీలకు సంబంధించిన వీడియోలో బయటకు వచ్చాయి. అందులో చాలా మంది యువతీ యువకులు పార్టీలో డ్రగ్స్ తీసుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో నార్కోటిక్ పోలీసులు డ్రగ్స్ వ్యహారంపై రంగంలోకి దిగారు. ఇప్పటికే గుంటూరు, నెల్లూరు జిల్లాలో నార్కోటిక్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మస్తాన్ సాయి స్నేహితుడు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పార్టీలో ఉన్న ఎనిమిది మంది అమ్మాయిలు, పది మంది అబ్బాయిల వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరించే పనిలో పడ్డారు. వారాంతంలో మస్తాన్ సాయి ఇంట్లోనే డ్రగ్స్ పార్టీలు నిర్వహించేవాడు. అయితే వీడియోలు బహిర్గతం అవడంతో అందులో ఉన్న వారు పరారీలో ఉన్నారు. వారి మొబైల్స్‌ను స్విచ్‌ఆఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఏడు నుంచి ఎనిమిది సార్ల వరకు జరిగిన డ్రగ్స్ పార్టీల వీడియోలు బయటకు వచ్చాయి. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు మస్తాన్ సాయిని కస్టడీకి కోరుతూ నార్సింగి పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు మధ్యాహ్నం తీర్పు వెల్లడించే అవకాశం ఉంది. మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు.

నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ శుక్రవారం అనుచరగణం, మద్దతుదారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా తన వెంట తరలి రాగా నామినేషన్ ధాఖాలు చేసారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి ఓగ్గుడోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలుతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి అతిథి గృహం, తెలంగాణ చౌక్ ,ప్రతిమ మల్టీప్లెక్స్ మీరుగా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేసారు. ర్యాలీకి ముందు ఎస్సారార్ కాలేజీ వద్ద భారీగాతరలి వచ్చిన పట్టభద్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీరు ఉన్నరనే భరోసాతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచానని, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. నామినేషన్ వేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా పాయింట్ వద్ద విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాణ ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పట్టభద్రులు, మేధావులు మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైనదని, ఇప్పుడు మౌనం వీడకుంటే ఎప్పటికి మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేల మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటం సందర్భంగా పట్టభద్రులకు, నిరుద్యోగులకు మాటిచ్చారు. ఈ నామినేషన్ల కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, నిరుద్యోగులు, పట్టభద్రులు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశం

న్యూఢిల్లీ, యదార్థవాది ఫిబ్రవరి7 :ఆమ్ ఆద్మీ పార్టీని చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.15 కోట్ల చొప్పున ఆఫర్ చేశారంటూ ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇప్పటిదాకా ఏడుగుర్ని సంప్రదించారని చెప్పారు. ఈ ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ జెట్ స్పీడ్‌లో రియాక్ట్ అయ్యారు. ఆప్ ఆరోపణలపై ఏసీబీ విచారణకు ఆదేశించారు. అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్. దీంతో అరవింద్ కేజ్రీవాల్ సహా మరికొందరు ఆప్ నేతల ఇళ్లకు ఏసీబీ అధికారుల బృందాలు బయలుదేరాయి. బీజేపీ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందంటూ ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. దీనిపై సీరియస్ అయిన బీజేపీ.. నిజానిజాల నిగ్గు తేల్చాలంటూ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాసింది. దీనిపై స్పందించిన ఎల్జీ వెంటనే విచారణకు ఆదేశించారు. ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా యాంటీ కరప్షన్ బ్యూరోను ఆదేశించారు. కాగా, ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇదే నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బీజేపీ అధికారం కైవసం చేసుకుంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మరి.. ఢిల్లీ పీఠం ఎవరికి దక్కుతుందో చూడాలి.

# కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

**చాలాకాలం తరవాత రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు**

**ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం**

**వివరాలు వెల్లడించన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**




ముంబై, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే ప్రక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలక అంశాలు ఇలావున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు. కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.

# రాష్ట్ర మంత్రుల పనితీరుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి...**



పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. "టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్‌ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారధి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిం దన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నా రు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్రదాగి ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహు ల్ గాంధీ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

# షాపు కూల్చివేతపై మహిళ ఆందోళన

## పెట్రోల్ బాటిల్‌తో రోడ్డుపై బైఠాయింపు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి7: కల్యాణపురి వద్ద గత 20 ఏళ్లుగా ఆ మహిళ పాల కేంద్రాన్ని నడుపుతోంది. అయితే తమ షాపును జీహెచ్‌ఎంసీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేస్తోంది. పెట్రోల్ బాటిల్ పట్టుకుని జీహెచ్‌ఎంసీ వాహనాల ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పాల కేంద్రాన్ని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. మరో వైపు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

**మొదటిపేజీ తరువాయి...**




దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ నెల 5న ఢిల్లీ ఎన్నికలు జరగగా 8న శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకు ఇసి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 70 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి, ఆప్ మధ్య పోటాపోటీ జరిగింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని వెల్లడించాయి ఈ క్రమంలో పార్టీ మారేందుకు 16 మంది ఆప్ అభ్యర్థులకు భాజపా లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది. ఫోన్ కాల్ అందుకున్న ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించాలని తెలిపింది. దీంతోపాటు దిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరచేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. ఏసీబీ విచారణకు ఆదేశించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం.. ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజ్రీవాల్ నివాసానికి వెళ్లింది. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆప్ నేతలు.. ఏసీబీ అధికారులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎటువంటి లీగల్ నోటీసులు లేకుండా అధికారులు వచ్చారని, గంటన్నర తర్వాత నోటీసులు అందించారని ఆప్ లీగల్ సెల్ అధ్యక్షుడు సంజీవ్ నాసియార్ పేర్కొన్నారు. భాజపాతో కలిసి ఎల్జీ ఈ డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, కేజ్రీవాల్ ఆరోపణలు సరైనవేనని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 16మంది కంటే ఎక్కువ మందిని ఆప్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

# టిబి నిర్ధారణ పరిక్షలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 7: వార్డ్ లోని ప్రజలు టిబి నిర్ధారణ పరిక్షలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యం పరిరక్షించుకోవాలని సూర్యాపేట 48 వ వార్డు మాజి కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. శుక్రవారం కోట మైసమ్మ బజార్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి నిర్ధారణ, బిపి, షుగర్ పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల వార్డులో ప్రభుత్వం టీవీ నిర్ధారణ పరీక్షలు చేయడం హర్షనీయమన్నారు. నిరుపేదలు అధికంగా ఉన్న ఈ వార్డులో పెద్ద ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకోలేని పేదలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలతో పాటు బిపి, షుగర్ పరిక్షలను ఉచితంగా చేసి, టిబి పాజిటివ్ వచ్చిన వారికి మూడు నెలల పాటు మందులు ఇస్తారని చెప్పారు. టిబి వ్యాధిని ప్రాధమిక దశలోనే గుర్తించాలని లేకపోతే శరీరంలో వ్యాపించి జీర్ణవ్యవస్థ ను దెబ్బతీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్, సూపర్వైజర్ ఏకస్వామి, ల్యాబ్ టెక్నీషియన్ సుష్మ, ఏఎన్‌ఎం చిలకమ్మ, ఆశా కార్యకర్తలు విజయ, మణెమ్మ, పి. శ్రీలత, బి.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 7: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోశాల ప్రారంభోత్సవం పత్రికను కమిటీ సభ్యులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షులు కర్నాటి రవి మాట్లాడుతు సోమవారం నుంచి బుధవారం వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గోశాల ప్రారంభోత్సవంలో భాగంగా ప్రతి రోజు గణపతి, రుద్ర, చండి, సుదర్శనహెూమాలు, శివ కళ్యాణం, అనఘాదేవి సమేత అనఘస్వామి వ్రతం, గోమాత వృషభ కళ్యాణ పూజా కార్యక్రమాలు నిర్వహించి గోశాల ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, పోతుగంటి వెంకటేశ్వర్లు యాదా కిరణ్, బొమ్మిడి శ్రీను, ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి విశ్వేశ్వరశర్మ, గంగాధరశర్మలు పాల్గొన్నారు.

# ప్యాడ్స్ కంపాక్స్ బాక్స్, పెన్స్ పంపిణీ

దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 7: దుబ్బాక మండల పరిధిలోని చీకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు చికోడు గ్రామ వాస్తవ్యుడు అయినటువంటి రిటైర్డ్ ఉపాధ్యాయుడు చిలుకల భూమిరెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి ప్యాడ్స్ కంపాక్స్ బాక్స్, పెన్స్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భూం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జానకి రాములు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కొంరయ్య గురువారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు . ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ఎకరాల ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బిఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానన్నారు. అనంతరం కరీంనగర్లోని ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ బిజెపి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, శాంతి కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడారు. జరగబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన సూచనలు చేస్తూ, దిశానిర్దేశం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంత రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శితాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి , దండు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు

## రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసింది బీఆర్ఎస్



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 7: లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా నాశనం చేశారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ముందుందనిఅన్నారు. కెసిఆర్ అసమర్ధ పాలన వలన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం కాలంలో అనేక హామిలను అమలు చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేసి ప్రజా రంజకంగా ప్రజా పాలన నడుస్తుందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 55 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. కులగణను, ఆర్దిక సామాజిక సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించిందని కొనియాడారు. బిసిల జనాభాను, వారి ఆర్దిక స్థితిగతులను సర్వే చేయడం ద్వారా వారికి రాజ్యాంగ ఫలాలు అందడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ముందడుగు వేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణన, ఆర్థిక సర్వేను చేపట్టి, సంక్షేమ ఫలాలు, అభివృద్ధి అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రారంభించిందని ఆయన అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభించారని వివరించారు. ఎకరం పొలం వున్న రైతులకు రైతు భరోసా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయినాయని చెప్పారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి పాలన చేతకాదని విమర్శలు చేయడాన్ని రమేష్ రెడ్డి తప్పుపట్టారు. బీ ఆర్ఎస్ వారి పాలనలో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఫాం హౌస్ కే పరిమితం అయినారని ధ్వజమెత్తారు. ఏనాడు సచివాలయానికి నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. కెసిఆర్ ఏనాడు అధికారులతో గాని మంత్రులతో గాని సమీక్ష చేయలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కి 135 ఏళ్ల చరిత్ర వుందని, జగదీష్ రెడ్డి తండ్రి కి, తాతకు కాంగ్రెస్ పాలన తెలుసని అన్నారు. దేశంలో సంస్కరణలు తీసుకుని వచ్చింది ఇందిరాగాంధీ అని, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని, దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కాంగ్రెస్ నాయకులని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ ఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, నరేడ్ల సోమయ్య, ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**-మీడియా కమిషన్, జర్నలిస్టు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**-ఘనంగా రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం**

**-రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన తెలుగు జర్నలిస్టులు**

**-రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు**





విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: తెలుగు జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం అని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు స్పష్టం చేశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా విజయవాడ ఠాగూర్ గ్రంథాలయ భవన్ లో రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గం నియామకం, ప్రమాణ స్వీకారం జరిగింది. సభకు సీతారామరాజు సభాధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు మాట్లాడుతూ ఐక్యత, సంక్షేమం, భరోసా నినాదాలతో ఏర్పాటైన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల సంక్షేమానికి, అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. కనీస వేతనాలు లేకుండా సామాజిక బాధ్యతతో సేవలు అందించే తెలుగు జర్నలిస్టులకు సంఘం తరపున రూ 20లక్షల ప్రమాద బీమా అందిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు సొంతింటి కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఉత్తమ జర్నలిస్టులను గుర్తించి, వారిని గౌరవించి అభినందించడం బాధ్యతగా పేర్కొన్నారు. త్వరలోనే 'ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు' కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనివార్యకారణాలతో గత ఏడాది నిలిచిపోయిన ఉగాది పురస్కారాలు ప్రధానోత్సవం మరియు ఈ ఏడాది ఉత్తమ జర్నలిస్టులకు పురస్కారాలు రెండు కలిపి ఉగాది పండుగ లోగా అవార్డులు మరియు రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందేలా జర్నలిస్టు కార్పోరేషన్, జర్నలిస్టులపై జరిగే దాడులు నివారించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత రెండేళ్లుగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను వివరించారు. అధ్యక్షులుగా మేడవరపు రంగనాయకులు ఏకగ్రీవం రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ పూర్వపు కార్యదర్శి, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ నూతన రాష్ట్ర కమిటీని ప్రకటించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా మేడవరపు రంగనాయకులు ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోడపాటి సుబ్బారావు, కోశాధికారిగా చెవుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కోయా రామారావు, వంగపాటి శివ, ఎం విజయభాస్కర్, నాగశెట్టి సీతారామరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోగులమూడి విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా బి శ్రీను నాయక్, గౌరవ సలహాదారులుగా రాజుపాలెం కోటేశ్వరరావు, న్యాయ సలహాదారులుగా దద్దాల జగదీష్, కార్యవర్గ సభ్యులుగా ఆదెపు శ్రీమాన్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్ లు నియమించబడ్డారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీకి బాలగంగాధర్ తిలక్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి జర్నలిస్టులకు మంచి చేయాలని అభిలషించారు. మేడవరపు రంగనాయకులు వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం బాలగంగాధర్ తిలక్ ను నూతన కమిటీ ఘనంగా సన్మానించి, మెమెంటో అందజేశారు.

కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07:గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిచి సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో ... తెలిపారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టబోతున్నామని చెప్పారు. అనతి కాలంలోనే కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించిందని కొనియాడారు. పార్టీ పథకాలతోపాటుగా నరేంద్రుడి నవరత్నాలు పేరిట మేనిఫెస్టోతో పట్టభద్రుల వద్దకు చేరుకోబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, సన్నిహితులు పాల్గొన్నారు.

అభ్యర్థిగా సంకినేని మధుసూదన్ రావు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు లేకపోవడం వల్ల ఎస్ జి టి ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరిని తప్పుపడుతూ ఎస్ జి టి ల తరపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బరిలో అభ్యర్థిని రంగంలోకి దించడం జరిగిందని తెలిపారు. దీనికి ఎస్ జి టి, ఎస్సీ ఏ, పి జి హెచ్ ఎం లతో పాటుగా గురుకుల , మోడల్ స్కూల్, కేజీ బీవీ, సాంఘిక సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులందరూ సంఘాలకతీతంగా ఎస్ జి టి యూనియన్ అభ్యర్థికి మద్దతు ఇస్తు సుంకినేని మధుసూదనరావు గెలుపు కోసం మేము చేస్తున్న కృషికి సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం మాట్లాడుతూ ఎస్ జి టి సమస్యల కోసం సంకినేని మధుసూదన్ రావు 2008 లో ఎస్ జి టి యూనియన్ స్థాపించి ఎస్ జి టి అయితే ఇక్కడ గ్రేడు సమస్యల పరిష్కారానికి కృషి చేసి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ ... ద్వారా రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడమే కాకుండా ప్రతి పాఠశాలకు స్కావెంజర్ వ్యవస్థ ఏర్పాటు చేయు విషయంలో ప్రభుత్వం అధికారులను మెప్పించి నేడు ప్రతి పాఠశాలలో సర్వీస్ పర్సన్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన వ్యక్తిగా ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రభుత్వ విద్యా రంగంలో 3 దశాబ్దాల తరబడి పనిచేసిన వ్యక్తిగా ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ, నిరుధ్యోగ సమస్యల పట్ల పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకుల సమస్యల పట్ల నిరుద్యోగుల కొరకు జాబ్ క్యాలెండర్ అమలు చేయించడం కోసం ,సిపిఎస్ రద్దు కొరకు కృషి చేస్తానని పేర్కొనడం జరిగింది. ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం తనని గెలిపించాలని ఆయన కోరడం జరిగింది. వారిని ఎస్ జి టి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కరివేద మహిపాల్ రెడ్డి ,అరికెల వెంకటేశం నామినేషన్ పత్రాలు అందించి అభినందనలు తెలపడం జరిగింది.

# ముగిసిన ఏబీవీపీ క్రీడోత్సవ్ ఆటలపోటీలు.



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 7: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దుబ్బాక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం స్థానిక వైశ్య భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ రాష్ట్ర కార్యాసమితి సభ్యులు గుడెల్లి లక్ష్మీపతి గారు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి వారు మాట్లాడుతూ నవ యువ విద్యార్థులే మన దేశ భవిష్యత్తు కానీ నేటి యువత మానసిక ఒత్తిడిలకు గురై మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, విద్యార్థులు మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవాలంటే విద్యార్థులంతా మొబైల్ ఫోన్లను విడిచి క్రీడల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల్లో పాల్గొని దేశ భవిష్యత్తుకై ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణిందర్ దుబ్బాక నగర కార్యదర్శి పెంటమ్ అజయ్ కుమార్, వివేక్,జేశ్వంత్,నీరజ్, శేఖర్, పవన్ పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది గంధం శివ పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయవాది ఇనుముల సత్యనారాయణ**



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: హన్మకొండ జిల్లాలో ప్రముఖ సీనియర్ న్యాయవాది గంధం శివ గారిపై హన్మకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి తో పాటు మరికొంతమంది పోలీసులు చేసిన దాడిని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. సదరు న్యాయవాదిపై దాడి చేయడమే కాకుండా నానా దూర్భాషలు ఆడి వారిపైనే కేసు పెట్టడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. రాష్టంలో విధి నిర్వహణలో కొన్నిచోట్ల కొంతమంది పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ రాజకీయ నేతల ప్రసన్నం కోసం.. పోస్టింగ్స్ కోసం న్యాయవాదులపై దాడులు చేయడం, కేసులు పెట్టడం సర్వ సాధారణం అయిందన్నారు. హన్మకొండ ట్రాఫిక్ సిఐ మరియు పోలీసులు చేసిన దాడిపై కేసు కూడా నమోదు చేసిన ప్రభుత్వం వెంటనే విచారణ కూడా జరిపించి సదరు సిఐ తో పాటు పోలీసులను సస్పెండ్ చేసి, భవిష్యత్లో న్యాయవాదులపై ఎలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని న్యాయవాది ఇనుముల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

# వేసవిలో 24 గంటల సరఫరాకు అధికారులు చర్యలు



హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 7:వేసవి సీజన్లో ప్రజలకు 24 గంటలు నిరంతరంగా నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు ముందుస్తుగా పకడ్బందీ, ప్రణాళికాబద్ధంగా చర్యలకు సన్నద్ధమవుతున్నామని తుక్కుగూడ విద్యుత్ ఎడీఈ శంకర్ అన్నారు. ఒక్క క్షణం పాటు విద్యుత్ పంపిణీ లోపాలు, అంతరాయం లేకుండా వినియోగదా రులకు అందించడమే లక్ష్యంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇతర సీజన్ల కంటే వేసవిలో ఒక్కసారిగా వాతావరణం మార్పు, ఎండల తీవ్రత పెరగడం, సుమారు 30 శాతం కరెంట్ అధికంగా ప్రజలు వినియోగిస్తారన్నారు. ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల ఇతరత్రా వాడకం తీవ్రత పెరుగుతోందన్నారు. వేసవి సీజన్లో కరెంట్ పంపిణీకి సంబంధించి ఎలాంటి డోకా ఉండదని తెలిపారు. ఈ దిశగా కరెంట్ డిమాండుకు తగ్గట్టుగా విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచేందుకు తన పరిధిలో చర్యలు చేపట్టామన్నారు. తుక్కుగూడ సెక్షన్లో కరెంట్ తాకిడి తీవ్రతను తట్టుకునేందుకు అదనంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఆయా చోట్ల బిగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించగా మంజూరు లభించిందని పేర్కొన్నారు. ప్రాంతాలను గుర్తించామని, త్వరలో వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవికాలం ముగిసే వరకూ 24 గంటల పాటు తమ సిబ్బంది విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సమస్యా త్మక బస్తీలు, కాలనీల్లో కరెంట్ సమస్యల గురించి ఫిర్యాదులు రాగానే సిబ్బంది అక్కడకు వెళ్లి మరమ్మతుల ద్వారా కరెంట్ సరఫరాను పునరుద్ధరిస్తున్నామన్నారు. ఏ వేళలో అయినా కరెంట్ లోపాలు, సమస్యలు వస్తే కందుకూరు, మహేశ్వరం, తుక్కు గూడ, జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వారు మామిడిపల్లి, మల్లాపూర్, బాలాపూర్, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్కు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. అంతేకాకుండా కరెంట్ డిమాండు దృష్టిలో పెట్టుకుని అత్యవసర వేళలో ప్రజల సౌకర్యార్థం సంచార ట్రాన్స్ఫార్మర్లను అందుబాటులో ఉంచుతామని ఏడీఈ శంకర్ వివరించారు. ఎక్కడైన కరెంట్ సమస్యలు వస్తే వెంటనే 9490153575 ఫోన్ నంబర్కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# పనామా కాలువలో ప్రయాణం ఉచితం



**ట్రంప్ సర్కార్ బరి తెగింపు ప్రకటన**
**అలాంటిదేమీ లేదన్న పనామా అథారిటీ**
**నేడు మరో విడత చర్చలు**

వాషింగ్టన్ : అధ్యక్షుడు ట్రంప్ తీసుకువచ్చిన ఒత్తిడి నేపథ్యంలో పనామా కాలువ గుండా అమెరికా నౌకలు ఇక చార్జీలు లేకుండా ప్రయాణించవచ్చని ప్రభుత్వం బుధవారం తెలిపింది. ఇకపై ఎలాంటి ఛార్జీలు లేకుండా అమెరికా ఓడలు కాలవ గుండా ప్రయాణించవచ్చని, తద్వారా ఏడాదిలో లక్షలాది డాలర్లు ఆదా చేయవచ్చని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్లో పోస్టు పెట్టింది. ఆదివారం తాను జరిపిన చర్చల సందర్భంగా పనామా రాయితీలు ఇవ్వడానికి అంగీకరించిందని విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెప్పారు. అయితే ఈ ప్రకటనను పనామా కాలవ అధికార యంత్రాంగం తిరస్కరించింది. ఎలాంటి ఒప్పందం కుదరలేదని స్పష్టం చేసింది. అట్లాంటిక్, పసిఫిక్ మహా సముద్రాలను కలిపే ఈ కీలమైన కాలువను నిర్వహించే పనామా కెనాల్ అథారిటీ ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. కాలువ గుండా వెళ్ళే ఓడలకు టోల్స్, ఇతర ఫీజులు వసూలు చేసే అధికారం ఈ యంత్రాంగానికి వుంది. ట్రంప్ సర్కార్కు ఫీజుల విషయంలో తామెలాంటి సద్దుబాట్లు చేయలేదని స్పష్టం చేసింది. అమెరికా అధికారులతో చర్చలు జరపడానికి సిద్ధంగా వున్నామని తెలిపింది. కీలకమైన ఈ జల మార్గాన్ని పరిరక్షించే స్థానంలో వున్న అమెరికా నుండి ఇలా ఫీజులు వసూలు చేయడం సరైన చర్య కాదని పనామా అథారిటీకి స్పష్టం చేసినట్లు రూబియో తెలిపారు. శుక్రవారం కాలవపై కొత్తగా చర్చలు జరపడానికి ఇరు పక్షాలు సిద్ధంగా వున్నాయి. గత నవంబరులో అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుండి బల ప్రయోగంతోనైనా కాలువను స్వాధీనం చేసుకునే అవకాశం వుందని ట్రంప్ చెబుతూ వస్తున్నారు. ఈ కాలువ గుండా 40శాతం అమెరికన్ కంటెయినర్లు ప్రయాణిస్తాయి.

# రాష్ట్ర నాయకునిగా గుర్రం అజయ్ ఎన్నిక

నర్సంపేట, యదార్థవాది, ఫిబ్రవరి 07: ఆరుణోదయ సంస్కృతిక సమైఖ్య రాష్ట్ర నాయకునిగా ఎన్నిక జరిగిందని గుర్రం అజయ్ తెలిపాడు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, సూర్యాపేటలో రెండు అరుణోదయ సంస్కృతిక సమాఖ్య మహాసభ ఏర్పాటు చేశారని, మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారని అన్నాడు. కళ కళ కోసం కాదని కళ ప్రజల కోసం అన్నాడు. నిత్యం ప్రజలు దోపిడీకి గురి అవుతున్న వారిని చైతన్య పరచడంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్యా ఎంతో ఉపయోగపడుతుందని, పాటల రూపంలో నాటికల రూపంలో గ్రామాల్లోకీ వెళ్లి ప్రదర్శనలు చేయడం వల్ల ప్రజలు చైతన్య వంతులై సమాజానికి ఉపయోగపడుతారని వివరించాడు. పంట పొలాలల్లో అమ్మాలక్కలు పాటలు పాడుకుంటూ పని కష్టంను మరిచిపోయేవారని,నేడు సినిమా రంగంలోని పాటలు ప్రైవేట్ పాటలు అంటూ, ప్రజలని అర్థం లేని పాటలు పాడుతూ మన సంస్కృతికీ దూరం చేస్తున్నారని అన్నాడు. కానూరి వెంకటేశ్వర్లు, రామారావు తమ జీవిత కాలమంతా కలకోసమే దారాపోసి ప్రజల్ని చైతణ్యం చేసారన్నాడు. ఇప్పుడు ఉన్నటువంటి కళాకారులు పేరుకోసం,డబ్బు కోసం కళని అమ్ముకుంటున్నారని తెలిపాడు. ఎంతో మంది అరుణోదయ సంస్కృతిక సమైక్య కళ రంగంలో పని చేసిన కలాకారులు అమరులను స్మరించుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లె వారన్నాడు. ఇప్పుడు ఉన్నటువంటి విష సంస్కృతులకు వ్యతిరేకంగా పోరాడుతనని అన్నాడు.

# రాయలసీమ చుట్టూ రాజకీయాలు

కడప, యదార్థవాది, ఫిబ్రవరి 07: కూటమి పవర్లోకి వచ్చినప్పటి నుంచి రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టిన జనసేనాని..వచ్చే ఎన్నికల నాటికి ఆ నాలుగు జిల్లాలను తన సైన్యంగా మార్చుకునే వ్యూహం అమలు చేస్తున్నారు. అందుకోసం జగన్ కంచుకోట రాయలసీమ మీద నజర్ పెట్టిన సేనాని..పుంగనూరు నుంచి జంగ్ సైరన్ ఊదారు. పవన్ అల్టిమేట్ పొలిటికల్ టార్గెట్ జగన్ను కొట్టడం. ఎన్నికలకు ముందు అధః పాతాళానికి తొక్కుతామని చెప్పి మరీ..వైసీపీని 11సీట్లకే పరిమితం చేసిన పవన్..ఇప్పుడు రాయలసీమ జిల్లాలో వైసీపీ తిరిగి కోలుకోకుండా ప్లాన్ చేస్తున్నారు. అందుకోసం వైసీపీకి, జగన్కు పెద్ద అండగా ఉండే పెద్దిరెడ్డిని టార్గెట్ చేశారు. పుంగనూరు నుంచి పోరు శంఖారావం పూరించారు. జగన్ తర్వాత వైసీపీలో అతిపెద్ద లీడర్గా చెప్పుకునే పెద్దిరెడ్డి ఇలాఖ పుంగనూరులో జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది. అంతేకాదు పెద్దిరెడ్డికి స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు. పెద్దిరెడ్డి ఎవరెవరి ఆస్తులు కబ్జా చేశారో అన్నీ బయటికి తీస్తామన్న ఆయన..సమయం వచ్చినప్పుడు పెద్దిరెడ్డి, జగన్, ద్వారంపూడితో సహా ఎవరినీ వదలిపెట్టేది లేదంటూ హెచ్చరించారు. పైగా అవకాశం దొరికినప్పుడల్లా పుంగనూరుకు వస్తానంటూ క్యాడర్, లీడర్లకు భరోసా ఇచ్చారు నాగబాబు. తమ రాజకీయ వ్యూహంతో వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయి టీడీపీ, జనసేన. ఇప్పటికే అవినీతి కేసుల ద్వారా ఆ పార్టీ నేతలపై ఒత్తిడి పెంచగా, మరోవైపు రాజకీయంగా వైసీపీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారట. అటవీ భూములను ఆక్రమించారంటూ పెద్దిరెడ్డిపై ఇప్పటికే విచారణ స్టార్ట్ అయింది. ఇక కడపలో మహానాడు నిర్వహిస్తామని టీడీపీ ప్రకటించిన మరునాడే..అదే ప్రాంతంలోని పుంగనూరులో జనసేన సభ నిర్వహించడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. రాయలసీమలో వైసీపీకి గతంలో గట్టి పట్టు ఉండేది. టీడీపీని స్థాపించి నలభై ఏళు అవుతున్నా, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలకు మూడు జిల్లాల్లో టీడీపీయేతర పార్టీలకే బలం ఎక్కువగా ఉండేది. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లా మినహాయిస్తే కడప, కర్నూలు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో టీడీపీకి చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లు ఎప్పుడూ రాలేదు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీపై తీవ్ర వ్యతిరేకత రావడంతో రాయలసీమలో కూటమి సునామీ రేపింది. ఉమ్మడి అనంతపురం జిల్లాను క్లీన్ స్వీప్ చేయగా, కడపలో పది సీట్లకు ఏడు చోట్ల గెలిచింది. చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో 12 సీట్లు స్వాధీనం చేసుకుంది. రాయలసీమలో ఇన్ని సీట్లు టీడీపీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ రాలేదు. దాంతో ఇప్పుడున్న బలాన్ని సుస్థిరం చేసుకోవాలని టీడీపీ ప్రణాళిక రచిస్తోంది. ఇదే సమయంలో అధికార బలంతో రాయలసీమలోనూ జనసేన విస్తరణకు ప్లాన్ రెడీ అయింది. టీడీపీ రాయలసీమ మీద ఫోకస్ పెట్టినా..ఇంత దూకుడుగా వెళ్లడం లేదు. పవన్ మాత్రం అందుకు భిన్నంగా బిహేవ్ చేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో ఏ ఇష్యూ జరిగిన ఇట్టే వాలిపోతున్నారు. ఎంపీడీవో మీద అటాక్ వ్యవహారంపై సీరియస్ అయినా పవన్.. ఏకంగా ఫీల్డ్ విజిట్కు వెళ్లి జగన్కు వార్నింగ్ ఇచ్చి వచ్చారు. రాయలసీమ మీ జాగీరు ఏం కాదు..గూండాగిరి చేస్తామంటే ఊరుకునేది లేదంటూ ఓపెన్గానే స్టేట్మెంట్ ఇచ్చారు. అవసరమైతే కడపలోనే క్యాంప్ ఆఫీస్ పెడుతానంటూ ప్రకటించారు. దీన్ని బట్టే రాయలసీమ మీద పవన్ ఎంత కాన్సంట్రేట్ చేశారో అర్థం చేసుకోవచ్చు. అమరావతిలో కూర్చోనో , మీడియా ముందు కాకుండా..డైరెక్టుగా ఫేస్ టు ఫేస్ పాలిటిక్స్ చేస్తున్నారు సేనాని. అందుకే ఇప్పుడు డైరెక్టుగా వైసీపీ కీలక నేతలు అని చెప్పుకునే లీడర్ల నియోజకవర్గాల్లో సభలతో హోరెత్తిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత జిల్లాపై టీడీపీ ఫోకస్ చేయగా, ఆ పార్టీకి చెందిన మరో ముఖ్యనేత పెద్దిరెడ్డిపై జనసేన యుద్ధం ప్రకటించినట్లు కనిపిస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమలో పెద్దిరెడ్డి హవా నడిచింది. ఆయన సొంత నియోజకవర్గంలో వైసీపీ తప్ప మరో జెండా ఎగరడం అంత ఈజీ కాదన్న టాక్ ఉంది. అలాంటి చోట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించడం..అదే వేదిక మీద పెద్దిరెడ్డి టార్గెట్గా నాగబాబు చేసిన కామెంట్స్ మరింత కాక రేపుతున్నాయి. పెద్దిరెడ్డే కాదు ఏ పిచ్చి రెడ్డి వచ్చినా భయపడం..అంటూ స్ట్రాంగ్ వాయిస్ వినిపించారు నాగబాబు. దీంతో జనసేన పెద్ద ప్లానే చేసిందన్న చర్చ జరుగుతోంది. పెద్దిరెడ్డి పేరు ప్రస్తావిస్తూ డైరెక్టుగా వార్నింగ్ ఇచ్చారంటే..జనసేన జగన్ టార్గెట్గానే పావులు కదుపుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాయలసీమలో జనసేన వ్యూహాలు ఫలిస్తాయా.? పెద్దిరెడ్డి, జగన్ లాంటి నేతలను కూడా ఓడించగలుగుతారా అనేది వేచి చూడాలి మరి.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం




మంథని, యదార్థవాది, ఫిబ్రవరి 07: మంథని మండలం గుంజపడుగు మరియు నాగారం విద్యుత్ ఉప కేంద్రంలోశనివారం ఉదయం 09:00 గంటల నుండి 11:00 గంటల వరకు విధ్యుత్ నిలిపి వేయబడునని మంథని విద్యుత్ ఆపరేషన్ ఏఈ రాజేష్ తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రం అత్యవసర మారమ్మత్తుల దృష్టా గుంజపడుగు మరియు నాగారం విద్యుత్ ఉప కేంద్రము పరిదిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సూచించింది. అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 98% మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇది భాషా సమగ్రతకు తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో కూడా పాలనా వ్యవహారాలు తెలుగులో జారీ చేయడం అవసరమని తీర్మానించారు. తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది. తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హోం శాఖ. ఈ నిర్ణయాన్ని అమలు చేసే మొదటి చర్యగా, హోం శాఖ తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది. ఇది ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను మరింత అవగాహన కలిగించే దిశగా తొలి అడుగు అని పేర్కొంది. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల కావడంతో, ప్రజలు వాటిని సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విధంగా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా, భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుందంటున్నారు భాషా అభిమానులు.



నట్స్ పేరు చెప్పగానే మనకు ముందుగా బాదంపప్పు, జీడిపప్పు గుర్తుకు వస్తాయి. వీటిని మనం తరచూ ఉపయోగిస్తుంటాం. మసాలా వంటకాల్లో వీటి పేస్ట్‌ను వేస్తుంటారు. దీంతో వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అలాగే తీపి వంటకాల్లోనూ ఈ నట్స్‌ను వేస్తుంటారు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. వీటిని నేరుగా తినేందుకు కూడా చాలా మంది ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే నట్స్ అంటే కేవలం ఇవి మాత్రమే కాదు. ఇంకా అనేక నట్స్ ఉన్నాయి. అవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందించేవే. వాటిల్లో వాల్ నట్స్ కూడా ఒకటి. వాల్ నట్స్ చూసేందుకు అంత ఆకర్షణీయంగా ఉండవు. అలాగే ఇవి రుచిగా కూడా ఉండవు. కనుక వాల్ నట్స్‌ను తినేందుకు చాలా మంది ఆసక్తిని చూపించరు. అయితే వాల్ నట్స్‌ను రోజూ నీటిలో నానబెట్టి తింటే ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు. **గుండె ఆరోగ్యానికి..:** వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మెదడు పనితీరును పెంచుతాయి. రోజూ ఉదయం నీటిలో నానబెట్టిన వాల్ నట్స్‌ను తింటుంటే రోజంతా మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. బద్ధకం అనేది ఉండదు. వాల్ నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇతర పోషకాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మన శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. దీంతో రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటుంది. ప్రొటీన్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఆకలిని నియంత్రిస్తాయి. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తాయి. కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు వాల్ నట్స్‌ను కచ్చితంగా తమ రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ నట్స్‌ను రోజూ తింటుంటే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌పై పోరాటం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కణాలు డ్యామేజ్ అవకుండా సురక్షితంగా ఉంటాయి. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు రాకుండా చూసుకోవచ్చు. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. **మైండ్ రిలాక్స్ అవుతుంది..:** వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి మూడ్‌ను నియంత్రిస్తాయి. గుప్పెడు వాల్ నట్స్‌ను తింటే ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వాల్ నట్స్‌లో జింక్, సెలీనియం, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో ఇన్ఫెక్షన్లు, రోగాలు తగ్గుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. ఇలా వాల్ నట్స్‌ను నానబెట్టి తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# తినగానే పడుకుంటే తీపి రోగం.. ప్రాణాలు తీస్తున్న మహమ్మారి!

**హైదరాబాద్‌లో 20.5శాతం మంది షుగర్ పేషంట్లే..**



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: అందరివీ ఉరుకుల పరుగుల జీవితాలే. అనుక్షణం పనిఒత్తిడితో సతమతమయ్యేవారెందరో. వేళకు తిండి.. సరైన నిద్ర..ఏమాత్రం శారీరక శ్రమ లేని పనులు, ఆహారపు అలవాట్లు మధుమేహానికి దారితీస్తున్నాయి. అర్ధరాత్రిళ్లు తినడం.. తిన్న వెంటనే పడుకోవడంతో చాపకింద నీరులా తియ్యగా దరిచేరి, ప్రాణాలు తీస్తోందీ మహమ్మారి.. షుగర్ వ్యాధి. 15ఏండ్ల క్రితం 50ఏండ్ల వయస్సు దాటిన వారిలో మాత్రమే కనిపించే ఈ వ్యాధి.. ప్రస్తుతం 30ఏండ్లు..18ఏండ్లతోపాటు ఇంకొందరికి పుట్టుకతోనే వస్తున్నది. ఏదైనా శస్త్రచికిత్స జరిగినప్పుడే ఈ వ్యాధి వచ్చిందన్న విషయం రోగులకు తెలుస్తోంది. ఆలోపే వ్యాధి ముదురుతుండటంతో బాధితుల్లో ఆందోళన మొదలవుతున్నది. ఇలాంటి మధుమేహ బాధితుల్లో హైదరాబాద్ నగరం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతం దేశంలో 70మిలియన్ల మందికిపైగా షుగర్‌తో బాధపడుతుండగా హైదరాబాద్‌లో 20.5శాతం మంది ఉన్నట్టు 'నేషనల్ అర్బన్ డయాబెటీస్' జరిపిన సర్వేలో బయటపడింది. మధుమేహానికి ప్రధానంగా కండ్లు, కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం, గుండె తదితర అవయవాలు ప్రభావితమవుతున్నాయి. వ్యాధి వస్తే అతిగా అకలి, నీరసం, అతి మూత్రం, దాహం, బరువు తగ్గిపోవడం, చూపు మందగించటం తదితర లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముందుగా గుర్తిస్తే కట్టడి సాధ్యమే..: వ్యాధి వచ్చే అవకాశాలను ముందుగానే గుర్తిస్తే రాకుండా నివారించవచ్చు. 'ప్రీ-డయాబిటిస్' దశలోనే వైద్యులను సంప్రదిస్తే వ్యాధిని ఆదిలోనే నియంత్రించవచ్చు. 50శాతం మందిలో లక్షణాలు కనిపిస్తుండగా, మిగతా వారికి కేవలం వైద్య పరీక్షల ద్వారానే బహిర్గతమవుతుంది. ప్రీ-డయాబిటిస్ దశలో గుర్తించాలంటే ఆరునెలలకు ఒక్కసారైనా ప్రజలు పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి వచ్చిన తర్వాత బాధపడటం కంటే రాకముందే జాగ్రత పడడం ఉత్తమం.

# వన్ టైమ్ టోల్ పాస్...



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: జాతీయ రహదారులపై ప్రయాణించే మధ్యతరగతి, ప్రైవేట్ కార్ల యజమానులకు టోల్ ఛార్జీల వసూల నుంచి కొంత ఉపశమనం కల్పించేందుకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ సరికొత్త ఆలోచన చేస్తోంది. ఇప్పటి వరకు ఎప్పుడు టోల్ రోడ్డు ఎక్కితే.. అప్పుడు టోల్ ఛార్జ్ వసులూ చేస్తున్నారు. ప్రయాణించే దూరం, వాహనం రకాన్ని బట్టి ఈ టోల్ ఉంటుంది. అయితే.. కొత్త విధానంలో వార్షిక టోల్ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. ఇది.. మధ్యతరగతి వర్గాలకు, ప్రైవేట్ కార్ల యజమానుల లబ్ధి చేకూర్చనుంది. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదిస్తున్న "వార్షిక టోల్ పాస్" ఆఫర్ ను తీసుకోవాలంటే.. కారు యజమానులు రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్ తీసుకున్నప్పటి నుంచి ఆ కారులో 12 నెలల పాటు దేశంలోని టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం పొందుతారు. అదే తీరుగా.. "జీవితకాల పాస్" ఆప్షన్‌ను కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ విధానంలో.. వాహన యజమానులు ముందుగానే రూ. 30 వేలు ముందస్తు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఈ ఆప్షన్ లో పాసు తీసుకున్న వారికి లైఫ్ టైమ్ అంటే.. 15 సంవత్సరాల పాటు టోల్ పాస్ పొందవచ్చు. జాతీయ రహదారుల ద్వారా ప్రయాణించే ప్రైవేట్ కార్ల యజమానులకు నెలవారీ పాస్‌లు అందిస్తున్నారు. వాళ్లు తీసుకున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే ఈ సౌకర్యం కల్పించగా.. ఇందుకోసం నెలకు రూ. 340 చెల్లించాల్సి ఉంటుంది. అంటే సంవత్సరానికి ఒక్కో కారు యజమాని రూ. 4,080 చెల్లిస్తున్నట్లు. అలాంటి వాళ్లంతా.. ఈ కొత్త ఆఫర్ ద్వారా రూ. 3,000 తోనే, 12 నెలల పాటు టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తారని సమాచారం. అంటే.. ఏడాదికి రూ. 1,080 ఆదా చేసుకోవచ్చు. ఈ కొత్త ఆఫర్ ను సైతం ఫాస్ట్‌ట్యాగ్ సిస్టమ్‌లోనే అమలు చేయనున్నారు. ఇప్పుడు వాడుతున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే సరికొత్తగా ఏడాది, లైఫ్ టైమ్ ఆఫర్లను జోడించనున్నారు. ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా ఆ వివరాలు ఆటోమేటిక్‌గా గుర్తించనున్నారు. ఇది నిత్యం టోల్ రోడ్లపై తిరిగే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. దేశంలో టోల్ రోడ్లు, వసూలు చేస్తున్న టోల్ రుసుములపై కొంత అసంతృప్తి ఉన్న విషయం అందరికీ తెలుసు. అందుకే.. కేంద్రం సైతం క్రమంగా టోల్ వసూళులో కొత్త విధానాలు, ఆఫర్లు ప్రకటిస్తోంది. ప్రస్తుత ఆలోచన కార్యరూపం దాల్చితే.. హైవే వినియోగదారులకు టోల్ ఛార్జుల నుంచి మరింత ఉపశమనం కలుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయంపై ఇటీవల ప్రకటన ఇచ్చారు, ప్రైవేట్ కార్ల యజమానులకు వీలుగా, సౌకర్యం కలిగించే ఆఫర్లను తీసుకువస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత సంవత్సరం 2023-24లో దేశంలో రూ. 55,000 కోట్ల టోల్ ఆదాయం వసూలైంది. ఈ ఆదాయంలో ప్రైవేట్ కార్ల భాగస్వామ్యం కేవలం 8,000 కోట్ల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అయితే, టోల్ లావాదేవీలు, వసూళ్ల ధోరణి పరిశీలిస్తే.. 53% లావాదేవీలు ప్రైవేట్ కార్లవే అని తెలుస్తోంది. కానీ టోల్ వసూళ్లలో వాటా కేవలం 21% మాత్రమేగానే ఉంటోంది. అందుకే.. సరికొత్త విధానంలో వీరికి కొంత మేర లబ్ధి చేకూర్చాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, టోల్ ప్లాజాలలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య దాదాపు 60 శాతం ట్రాఫిక్ ప్రైవేట్ వాహనాలదే. అయినప్పటికీ, వాణిజ్య వాహనాల రాకపోకలు పగలు, రాత్రి అంతా దాదాపు సమానంగా ఉంటుంది. ఈయర్లీ పాస్ ఆఫర్ అమలు చేస్తే మొదట్లో నేషనల్ హైవే అథారిటీ కొంత ఆదాయాన్ని కోల్పోవచ్చని అంటున్నారు. అయినప్పటికీ, కొన్ని సంవత్సరాలలో ఈ పాస్‌లకు గిరాకీ పెరుగుతుందని, వాహనదారులు ఈ పాస్ లను తీసుకుంటారని అంటున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కార్ల యజమానులు.. ఈ కొత్త సౌకర్యాన్ని ఉపయోగించుకొని జాతీయ రహదారులపై మరింత దూరం, మరిన్ని ఎక్కువ సార్లు ప్రయాణాలు చేస్తారని అంచనా వేస్తోంది.

# ఉప ఎన్నికల్లో కూటమి మార్క్ విధ్వంసం..

**ప్రచారాస్త్రం చేసుకుంటున్న వైసిపి**




విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఉప ఎన్నికలు జరిగాయి. వివిధ కారణాలతో ఖాళీ అయిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్ పోస్టులకు గత రెండు రోజులుగా ఎన్నికలు జరిగాయి. అయితే మొత్తం పది చోట్ల ఎన్నికలు జరగగా.. అన్నిచోట్ల టిడిపి కూటమి హవా నడిచింది. ఎన్నికలకు ముందు చాలామంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కూటమి వైపు మొగ్గు చూపారు. మరోవైపు ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి గెలిచేసరికి మరికొందరు చేరిపోయారు. దీంతో ఎక్కడికక్కడే డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు రాజీనామా చేశారు. కూటమి ప్రభుత్వానికి మార్గం చూపారు. ఇంకోవైపు తిరుపతి వంటి చోట్ల కూటమి విధ్వంసాలకు గురిచేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. కార్పొరేటర్ లను ప్రలోభ పెట్టి గెలుచుకున్నారని వైసిపి ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీలతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఆశలు వదులుకుంటోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బహిష్కరణ ఉభయగోదావరి, కృష్ణ- గుంటూరు కు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన సంగతి తెలిసిందే. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక సైతం జరగనుంది. అయితే ఎన్నికలు సైతం సవ్యంగా జరగవని వైసిపి అభిప్రాయపడుతోంది. ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించింది వైసిపి. మరోవైపు తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థులను సైతం సిద్ధం చేసింది. గత రెండు రోజులుగా మున్సిపాలిటీలకు సంబంధించి ఉప ఎన్నిక వివాదాలకు దారి తీసిన సంగతి తెలిసిందే. దీంతో విధ్వంసం సృష్టించి.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి కూటమి 10 నెలల మున్సిపల్ పాలకవర్గాలను కైవసం చేస్తుందని వైసిపి ఆరోపిస్తోంది. ముమ్ముందు స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా ఉంటాయో టిడిపి కూటమి చేసి చూపించిందని చెబుతోంది. అయితే మునిసిపల్ ఉప ఎన్నికలకు సంబంధించి కూటమి వ్యవహరించిన తీరుపై పోరాటం చేయాలని వైసిపి భావిస్తోంది. వైసిపి హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను వైసిపి ఏకపక్షంగా కైవసం చేసుకుంది. కేవలం తాడిపత్రి మున్సిపాలిటీకి మాత్రమే తెలుగుదేశం పార్టీ పరిమితం అయింది. చివరకు చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం మున్సిపాలిటీ సైతం వైసిపి ఖాతాలో పడింది. అయితే అప్పట్లో విధ్వంసం సృష్టించి ఎన్నికల్లో గెలిచారని అప్పటి ప్రతిపక్షం టిడిపి ఆరోపించింది. అటు తర్వాత వచ్చిన జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరించింది తెలుగుదేశం. వ్యవస్థలను అడ్డం పెట్టుకొని వైసీపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని అప్పట్లో ఆరోపించింది టిడిపి. అప్పట్లో టిడిపీ చేసుకున్న ప్రచార అస్త్రాలను ఇప్పుడు వినియోగించుకుంటుంది వైసిపి. ఏపీలో ముమ్ముందు ఎలాంటి ఎన్నికలు జరిగినా.. అవి విధ్వంసంతో గెలుచుకున్నవి అవుతాయని వైసిపి ప్రచారం చేస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విపక్షం లేకుండా చేయాలన్నదే టిడిపి కూటమి ప్లాన్ అని ప్రచారం చేయడం ప్రారంభించింది. రాష్ట్రంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తాము అందుకే దూరం కావాల్సి వచ్చిందని కూడా ప్రజల మధ్యకు తీసుకెళ్తోంది. అటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా సవ్యంగా జెరిపి అవకాశం లేదని అనుమానిస్తోంది. మొత్తానికైతే వైసీపీకి ఒక కొత్త ప్రచార అస్త్రం దొరికింది.

# సౌమ్య...లోకల్...

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 07: కూటమి ప్రభుత్వంలో టీడీపీ ఎమ్మెల్యే పార్లమెంటు సభ్యుడి ఆదేశాలను ధిక్కరించారంటే అందుకు ఏదో పెద్ద కారణం ఉంటుంది. లేకుంటే ఎమ్మెల్యే వెనక బడా నేత ఎవరైనా ఉండి ఉంటారు. లేకుంటే ఒక ఎమ్మెల్యే అధిష్టానం ఆదేశాలను ధిక్కరించడం అనేది టీడీపీ చరిత్రలో జరగదు. పార్టీ అధినాయకత్వం నిర్ణయించిన వారిని కాదని తన వర్గానికే మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలంటూ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భీష్మించుకు కూర్చున్నారు. అంతటితో ఆగలేదు. ఎంపీ నిర్ణయాన్ని తప్పుపడుతూ తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దింపేందుకు సిద్ధమయ్యారు. ఇది ప్రస్తుతం టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది. అయితే చివరికి పార్టీ నాయకత్వం నిర్ణయించిన అభ్యర్థి కృష్ణకుమారి గెలిచినట్లు ఆర్డీవో ప్రకటించారు. టీడీపీకి అనుకూలంగా పదహారు, వైసీపీకి మూడు ఓట్లు వచ్చాయి. కృష్ణకుమారి నందిగామ మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. ఎంపీ నిర్ణయానికి చెక్ పెట్టగలిగారు. నందిగామ మున్సిపాలిటీలో పదమూడు మంది టీడీపీ వార్డు సభ్యులున్నారు. ఒక జనసేన సభ్యులున్నారు. అయితే నిన్ననే నందిగామ మున్సిపల్ ఎన్నిక జరగాల్సి ఉండగా విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని ఒక పేరును ఛైర్మన్ పదవికి ప్రతిపాదించారు. దీనికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాత్రం అంగీకరించలేదు. ఎంపీ కేశినేని చిన్న స్వర్ణలేత పేరును సిఫార్సు చేయగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాత్రం సత్యవతి పేరును ఖరారు చేశారు. దీంతో నిన్న జరగాల్సిన సమావేశం ఈ ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం కుదరక పోవడంతో అధికారులు వాయిదా వేశారు. అధినాయకత్వం నచ్చ చెప్పినా తంగిరాల సౌమ్య ససేమిరా అనడంతో ఈరోజు ఆసక్తికరమైన విషయాలు చోటు చేసుకున్నాయి.. ఇదిలా ఉండగా ఈ ఇద్దరిని కాదని పార్టీ అధినాయకత్వం మరోపేరును సూచించింది. పార్టీ హైకమాండ్ కృష్ణకుమారి పేరును మున్సిపల్ ఛైర్మన్ పదవికి ఖరారు చేసింది. కృష్ణకుమారికే బీ ఫారం ఇచ్చేసింది. అయితే ఇందుకు కూడా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అంగీకరించలేదు. పదోవార్డు కౌన్సిలర్ స్వర్ణలతకు కాకుండా, ఇటు సత్యవతి కాకుండా కృష్ణకుమారికి పార్టీ హైకమాండ్ బీఫారం ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే వర్గీయులు అభ్యంతరం చెబుతున్నారు. తాను లోకల్ అని, తన మాటే చెల్లుబాటు కావాలని తంగిరాల సౌమ్య అంటున్నారు. తాను మద్దతు నిచ్చిన సత్యవతి చేత బీఫారం లేకుండానే నామినేషన్ వేయించడానికి సౌమ్య సిద్ధం కావడంతో నందిగామ టీడీపీ లో రచ్చ మొదలయిందనే చెప్పాలి. కానీ చివరి నిమిషంలో తంగిరాల సౌమ్య విరమించుకుని పార్టీ హైకమాండ్ నిర్ణయించిన అభ్యర్థి కృష్ణకుమారికి మద్దతిచ్చి ఎంపీపై పై చేయి సాధించినట్లయిందని సౌమ్య వర్గీయులు అంటున్నారు.

ఆఫీసర్ని హనీ ట్రాప్ చేసి వాడుకుంది. మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను నాకు సహాయం చేయండి అంటూ చండాలంగా మాట్లాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి పలు వీడియోలను, రహస్యాలను మస్తాన్ సాయి బయట పెట్టడానికి ప్రయత్నించాడు. నాతో పాటు ఇలాంటి రహస్య వీడియోలను మరి కొంతమందికి కూడా అతను పంపించి ఉండొచ్చు. అయినంత మాత్రాన దాన్ని డీలింగ్ అంటారా? మస్తాన్ సాయి నాకు ఎన్నో సాక్ష్యాలు పంపించారు. మస్తాన్ సాయి నన్ను అడిగింది ఏంటంటే... కొంతమంది జర్నలిస్టులతో పాటు వీళ్ళు కూడా ఒక పబ్లో పార్టీ చేసుకుంటారు. అక్కడ ఎలాగైనా ఈ అమ్మాయిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవాలి అని అడిగాడు" అంటూ మస్తాన్ సాయి అడిగిన హెల్ప్ ఏంటో వెల్లడించారు. "నిజానికి ఈమెపై ఇప్పటిదాకా 8 ఎఫ్ఐఆర్లు ఉన్నాయి. కానీ ఇప్పటిదాకా ఎందుకు పోలీసులు ఆమెను అరెస్ట్ చేయలేదు. ఒక్క ఎఫ్ఐఆర్ ఫైల్ చేయించగానే మస్తాన్ ను మాత్రం ఎందుకు అరెస్ట్ చేశారు? దీన్ని గమనిస్తే మీరు పోలీసులతో ఆమె కన్వర్జేషన్ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఆమె పోలీసులను మాత్రమే కాదు విలేకరులను కూడా తన వశం చేసుకోవడం వల్ల ఆమెకు ఆపోజిట్ గా వార్తలు స్ప్రెడ్ చేయలేకపోతున్నారు. పార్టీ చేసుకున్నప్పుడు లావణ్య రెడ్ హ్యాండెడ్ గా పట్టిద్దామని మస్తాన్ నన్ను సహాయం అడిగాడు. ఆ టైంలో వాళ్లు డ్రగ్స్ తీసుకుంటారు కాబట్టి అలా చేయాలని అనుకున్నాము. ఆ పార్టీకి ఎంట్రీ కోసమే నన్ను హెల్ప్ అడిగారు తప్ప నాకు డ్రగ్స్ తో సంబంధం లేదు" అంటూ శేఖర్ భాష లావణ్య గురించి పలు విస్తుపోయే నిజాలను బయట పెట్టారు.గత ఏడాది టాలీవుడ్ హీరో రాజ్ తరుణ్ తనను మోసం చేశాడంటూ లావణ్య రోడ్ ఎక్కింది. గర్భవతిని చేసి, హాస్పిటల్లో రహస్యంగా అబార్షన్ చేయించాడని, వేరే హీరోయిన్ వల్ల తనను దూరం పెట్టాడని, తన దగ్గర లక్షల్లో డబ్బులు తీసుకున్నాడని షాకింగ్ ఆరోపణలు చేసింది. ఈ వ్యవహారంలోనే మస్తాన్ సాయి, శేఖర్ బాషా డిబేట్ కూడా తెగ వైరల్ అయింది. రెండు రోజుల క్రితం లావణ్య 300 మంది అమ్మాయిలు ప్రైవేట్ వీడియోలను మస్తాన్ సాయి ఒక హార్డ్ డిస్క్ లో సేవ్ చేశాడని చెప్పి, దాన్ని ఇవ్వకపోతే తనను చంపేస్తున్నాడని బెదిరిస్తున్నాడు అంటూ మస్తాన్ సాయిపై నార్సింగ్ పోలీసులకు కంప్లైంట్ చేసింది. అలాగే శేఖర్ - మస్తాన్ సాయి తనను డ్రగ్స్ కేసులో ఎలాగైనా ఇరికించాలని ప్లాన్ చేసుకుంటున్నట్టు మాట్లాడిన కాల్ రికార్డును కూడా అప్పగించింది.

## అంగన్వాడి కేంద్రంలకు కార్పెట్ పంపిణీ



రామగుండం, యదార్థవాధి, ఫిబ్రవరి 07: స్థానిక రామగుండం కార్పొరేషన్ విఠల్ నగర్ 13వ డివిజన్ లోని 5 అంగన్వాడీ కేంద్రంలో పిల్లల కూర్చోవడానికి పడుకోవడానికి ఇబ్బందులను గుర్తించి కటుకు ప్రవీణ్ కుమార్ 5 అంగన్వాడీ కేంద్రంలో కార్పెట్‌లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం కటుకు ప్రవీణ్ మాట్లాడుతూ భవిష్యత్తు లో పిల్లల కోసం కుర్చీలు కూడా ఇస్తా అని తెలిపారు. సామాజిక సేవలో ముందు ఉంటూ, డివిజన్ లోని తన దృష్టి కి వస్తున్న ప్రతీ సమస్యలను పరిష్కరిస్తు, అధికారంలో ఉన్నవారు సైతం చేయలేని పని చేసిన కటుకు ప్రవీణ్ ని బస్తీ వాసులందరు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ మరియు భరోసా ఫౌండేషన్ చైర్మన్ నసీమ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ శ్రీలత నేత, మరియు బస్తీ వాసులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## చాట్‌జిపిటి మొరాయింపు

### పలు దేశాల్లో నిలిచిన సేవలు




న్యూయార్క్ : ప్రముఖ కృత్రిమ మేధ సంస్థ అయిన చాట్‌జిపిటి సేవలు అనేక దేశాల్లో గురువారం స్థంభించాయి. ఓపెన్ ఎఐ మోడల్ సేవలు అందిస్తున్న ఈ సంస్థ గంటల పాటు మొరాయించినట్లు వివిధ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. చాలామంది వినియోగదార్లు సైతం చాట్‌జిపిటి సేవలను యాక్సెస్ చేయలేకపోతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటిసారి గురువారం ఉదయం 10 గంటల సమయంలో 1,400 మంది యూజర్లు డౌన్‌డిక్టేటర్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై చాట్‌బాట్‌లలో ఇబ్బందులపై ఫిర్యాదులు చేశారు. వీటిల్లో చాలా వరకు చాట్ జిపిటికి సంబంధించినవే. సేవలు నిలిచిపోవడంపై చాట్‌జిపిటి స్పందించింది. తమ ఓపెన్ ఎఐ మోడల్ సేవల్లో సమస్యలు తలెత్తిన విషయం వాస్తవమేనని పేర్కొంది. అదే సమయంలో ఎపిఐ, సోరలో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. ఈ విషయాన్ని గురువారం ఉదయం 9.58కి గుర్తించినట్లు.. దీని రికవరీ కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.





తిక్కోడికి పెత్తనమిస్తే ఉన్న ఇంటి మొత్తాన్ని ఊడబెరికాడట! రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహార తీరు ఆ రీతిన సాగుతోంది. ఎడతెరిపి లేని ఏకపక్ష నిర్ణయాలతో స్వదేశంలోనూ, ప్రపంచ దేశాల్లోనూ ట్రంప్ సృష్టిస్తున్న ప్రకంపనలు చివరికి ఏ దరికి చేరతాయో, ఏ దారుణాలకు దారి తీస్తాయో చూడాలి! 'అమెరికా ఫస్ట్', 'అమెరికాకు పూర్వ వైభవం' వంటి వీరావేశ ప్రసంగాలతో గెలుపొందిన ట్రంప్ ఇతర దేశాలతో పేచీలకు దిగటమే పెద్ద అభివృద్ధి మార్గంగా ఎంచుకోవటం అహంభావపూరితమే కాదుబీ అర్థరహితం కూడా! ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధాలకు ఢంకా మోగించటం, దిగుమతి సుంకాల పెంపు పేరుతో బెదిరింపులకు దిగటం దిగుజారుడు చర్య తప్ప మరొకటి కాదు. తగిన పత్రాలు లేని వలసదారుల గెంటివేత ద్వారా తాజాగా అమెరికా చేపట్టిన బహిష్కరణ పర్వం ఆ దేశ చరిత్రలోనే అతి పెద్దది. ఈ తంతుకు బలయ్యేవారిలో 7.25 లక్షల మంది భారతీయులు ఉండగా, ప్రస్తుతానికి 17,940 మందిని ఇండియాకు పంపటానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో 104 మందిని బేడీలు వేసి, అమెరికా సైనిక విమానం బుధవారం నాడు అమృతసర్‌లో దించిపోయింది! తమ పౌరులను సైనిక విమానంలో పంపటం భావ్యం కాదని కొలంబియా లాంటి చిన్న దేశం అభ్యంతరం చెప్పినా కానీ, మేరా భారత్ మహాన్ అని ఉపన్యాసాలు దంచే మోడీ గొంతు మాత్రం కనీసంగా కూడా పెగల్లేదు. పైగా, అక్రమ వలసలు కాబట్టి ఈ గెంటివేతను సగౌరవంగా స్వాగతిస్తున్నట్టు విదేశాంగ మంత్రి జైశంకర్ ఘనంగా ప్రకటించారు. అమెరికా అమానవీయ వైఖరికి నిరసనగా ప్రతిపక్షాలు పార్లమెంటును స్తంభింపచేయడం భారత ప్రజల మనోభావాల వ్యక్తీకరణే! అమెరికా అదనపు సుంకాల విధింపుపై చైనా దీటుగా స్పందించింది. మెక్సికో మాట్లాడింది. ఇతర దేశాలూ నోరు విప్పాయి. ట్రంప్ తన తలతిక్క నిర్ణయాలతో మన దేశ ప్రయోజనాలకు చిల్లు పెడుతున్నా సరే, చిన్నపాటి స్పందన కూడా చూపనిది మన ప్రధాని మోడీనే. ప్రపంచంలోని అత్యధిక సంపద అతికొద్దిమంది దగ్గరకి చేరిపోయి, అత్యధికులు రోజువారీ జీవనానికే నానా తంటాలు పడుతున్న బూటకపు వైఖరిని అవలంబిస్తున్నాయి. ఇప్పుడు అమెరికా పనిగట్టుకొని చేస్తున్న ప్రయత్నం ఇదే! దీని అమల్లో విద్వేషం, విపరీత ప్రవర్తన పొటమరించిన ట్రంప్ దూకుడు మరింత ఎక్కువగా కనిపిస్తోంది. గాజాను స్వాధీనం చేసుకుంటామని, దానిని పునర్మిస్తామని ట్రంప్ చేసిన ప్రకటన అమెరికా ఆధిపత్య ధోరణికి ఆనవాలు. సాయం పేరుతో చొరబడి, సర్వ పెత్తనం చేస్తామన్న అహంకారం ఆ మాటల్లో ధ్వనించింది. దీనిపై గాజా, హమాస్ అభ్యంతరం వ్యక్తం చేయగా, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్వాగతగీతం పాడడం దురాక్రమణ బుద్ధికి నిదర్శనం. పాలస్తీనా విధ్వంసానికి కారకుడైన నెతన్యాహు ముక్కు పిండి, మూల్యాన్ని రాబట్టి గాజాను పునర్నిర్మించాలి. అలా కాక జోడు తోడేళ్లు మాదిరి కూడబలుక్కొని ట్రంప్, నెతన్యాహు ఒకరి ఉద్దేశాలకు ఒకరు వంత పాడడంలోనే వారి దుర్బుద్ధి బయటపడుతోంది. ఇలాంటి ఆధిపత్య అంగలకు కొద్ది మాత్రంగానైనా అడ్డు పడుతున్నాయనే ఐక్య రాజ్య సమితి అన్నా, ఇతర ప్రపంచ వేదికలన్నా యుద్ధోన్మాద ట్రంప్‌కి గుర్రు. బ్రిక్స్ దేశాలపైనా, ఐరోపా సమాఖ్య పైనా దిగుమతి సుంకాలు విధిస్తామన్న బెదిరింపు, కొన్ని దేశాలపై ఇప్పటికే విధించిన వైనమూ %౩% తన పీఠం కదిలిపోతుందన్న అమెరికా భయానికి నిదర్శనం. వాస్తవానికి ఏ దేశమైనా తనకు కావాల్సిన వస్తువులనే దిగుమతి చేసుకుంటుంది. వాటిపై విధించే సుంకాల వల్ల ధరలు పెరిగి ఆ భారం ఆ దేశ పౌరులపైనే పడుతుంది. సుంకాల పెంపు ఘట్టం తాత్కాలికంగా ఎగుమతి దేశాలకు కొంత నష్టం కలిగించినా- ఆ వాణిజ్య యుద్ధం కొనసాగింపులో అమెరికా శాశ్వత మూల్యం చెల్లించక తప్పదు! బ్రిక్స్, ఇయూ వంటి కూటములు బలపడడం ద్వారా అమెరికా దూకుడుకు, దుర్మార్గ బుద్ధికి కళ్లెం వేయటం ఇప్పటి చారిత్రిక అవసరం. ఆ కర్తవ్యంలో భారత్ తగినంత పాత్ర పోషించాలి.

# ఇంకా ఇంకా పని చెయ్యి ! జీతాలు పెంచమని అడగకు !

### పెట్టుబడిదారుల అంతులేని దురాశ



ఉద్యోగులు, కార్మికులు వారానికి 70 గంటలు పని చెయ్యాలని గత ఏడాది ఇన్ఫోసిస్ అధిపతి నారాయణ మూర్తి ఒక ప్రతిపాదన చేశారు. తాడిని తన్నే వాడుంటే వాడి తలను తన్నేవాడుంటాడు అంటారు కదా. అలానే ఇప్పుడు ఉద్యోగులు, కార్మికులు వారానికి 90 గంటలు పని చెయ్యాలని ఎల్ అండ్ టి కంపెనీ చైర్మన్ పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధి సాధించి ప్రపంచంలోనే మన దేశం అగ్రగామిగా నిలవాలంటే ఆదివారాలు కూడా పనిచెయ్యాలని మరీ సెలవిచ్చారు. ప్రపంచంలోనే ఆర్థిక అసమానతలు అతి తీవ్రంగా ఉన్న దేశాల సరసన మనమూ ఉన్నాం. అయినా పెట్టుబడిదారులు మాత్రం కార్మికులు, ఉద్యోగులు ఎక్కువెక్కువ గంటలు పని చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారే తప్ప జీతాల పెంపుదల గురించి మాత్రం మౌనం వహిస్తున్నారు. అదనపు విలువలో కార్మికుల వాటా గత మూడు దశాబ్దాలుగా వేగంగా పడిపోతూ వస్తున్నది. కార్మికుల నిజ వేతనాలు స్థంభించిపోయాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో సరిచూస్తే కొన్ని సందర్భాలలో ఈ నిజ వేతనాలు తగ్గు ముఖం పట్టాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో ఈ తరుగుదల పెరిగింది. ఇదే కాలంలో పెట్టుబడిదారులు ఆర్జించిన లాభాలు స్థూల జాతీయోత్పత్తితో పోలిస్తే ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. శత కోటీశ్వరుల సంఖ్య పెరిగింది. వీరి జీవనశైలి అగ్రగామి ధనిక దేశాల శత కోటీశ్వరుల జీవనశైలి స్థాయికి చేరుకున్నది. అంటే పెట్టుబడిదారులు ఈ స్థాయిలో సంపద పోగేసుకోవడానికి ప్రజలు, ముఖ్యంగా కార్మికులు, కష్టజీవులు త్యాగాలు చేసి పేదరికంలోకి దిగజారిపోవాలన్నమాట. ఏ సమాజంలో అయినా అదనపు విలువ సృష్టించేది శ్రామికులే. కానీ ఉత్పత్తి క్రమంలో కార్మికులు పడే కష్టంలో వెయ్యవ వంతు శ్రమ కూడా చెయ్యని వాళ్లు ఈ అదనపు విలువలో సింహ భాగాన్ని మింగేస్తున్నారు. ఈ అవకాశాన్ని దక్కించుకోవడానికి వాళ్లకి ఏవో అపారమైన తెలివితేటలు ఉన్నాయనుకోవడానికి లేదు. పోనీ ఏమన్నా 'రిస్క్' తీసుకుంటున్నారా అనుకోవడానికి.. అలాంటి రిస్క్ పర్యవసానాలను సామాజికం చేసే ఆర్థిక వ్యవస్థ ఉండనే ఉన్నది. మరయితే వాళ్లకి ఆ శక్తి ఎక్కడ నుండి వచ్చింది అంటే ఉత్పత్తి సాధనాల మీద వాళ్లకి ఉన్న హక్కుతోనే ఇది సాధ్యపడుతున్నది. ఉత్పత్తి సాధనాల నుండి కార్మికులు పరాయీకరించ బడుతున్నారు. కష్టం అంతా వాళ్లే చెయ్యాలి. కానీ ఫలితం మాత్రం వాళ్లకి దక్కదు. అయినాగానీ పెట్టుబడిదారులు మరిన్ని లాభాలు ఆర్జించడానికి కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని మరీ మరింత కష్టం చెయ్యాలని కోరుకుంటున్నారు. నిజంగానే ఎక్కువ శ్రమించాల్సిన అవసరం, పని ఉంటే మన దేశంలో నిరుద్యోగులకు కొదవా? వాళ్లలో కొంత మందికైనా ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించవచ్చుగా. కానీ యజమానులు, పెట్టుబడిదారులు ఆ పని మాత్రం చెయ్యరు. ఎక్కువమందిని పనిలో పెట్టుకుంటే జీతాల వ్యయం పెరిగి వాళ్ల లాభాలు తగ్గుతాయి. పైపెచ్చు కార్మికుల సంఖ్య పెరిగిన కొద్దీ వాళ్లు సంఘటితపడి యూనియన్‌లు పెట్టుకుని తమ బేరసారాల శక్తిని పెంచుకునే ప్రమాదం ఉంటుంది. అందుకే వాళ్లు ఉన్న ఉద్యోగులు,కార్మికులనుండే మరింతగా శ్రమపిండుకోవాలని చూస్తారు. దాని కోసం పనిగంటలు ఎక్కువ చెయ్యాలనిచూస్తారుతప్ప దేశాభివృద్ధి, ఆర్థిక ప్రగతి,ప్రపంచంలో అగ్రగామిగానిలబెట్టడంవంటి మాటలు అన్నీ మెరమెచ్చుల కోసమే. నిజంగానే వాళ్లు మన దేశం ప్రగతి సాధించాలని కోరుకునే వాళ్ళయితే మరింత మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించి తమ నిజాయితీ నిరూపించుకోవాలి. కార్మికులపై అధిక పని గంటల భారం: కార్పొరేట్ అధినేతలు కాస్త కళ్ళు తెరచి వాస్తవాలు ఏమిటో గ్రహించాలి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.యల్.ఓ) వెలువరించిన 2024 గణాంక నివేదికలను బట్టి చూస్తే మన దేశంలో కార్మికులు వారానికి సగటున 46.74 గంటలు పని చేస్తూ మొత్తం 170 దేశాలలో అత్యధిక గంటలు శ్రమ చేసే కార్మికులుగా 17వ స్థానంలో ఉన్నారు. మన తర్వాత స్థానంలో ఉన్న దేశాలు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు. అత్యధిక పని గంటలు ఉన్నది భూటాన్ దేశంలో (వారానికి 54.44 గంటలు). ఆ తర్వాతి స్థానంలో ఉన్నది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (వారానికి 50.93 గంటలు). చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, మలేషియా, వియత్నాం, శ్రీలంక, క్యూబా, థాయిలాండ్, కొరియా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో కార్మికులు భారతీయ కార్మికుల కన్నా తక్కువ గంటలు పనిచేస్తూ ఉన్నారు. అదే కెనడాలలో 32.24 గంటలు, నెదర్లాండ్స్‌లో 31.55 గంటలు, జర్మనీలో 34.24 గంటలు, బ్రిటన్ లో 35.85 గంటలు ఫ్రాన్స్‌లో 35.9 గంటలు, అమెరికాలో 37.96 గంటలు పని చేస్తున్నారు. వారానికి 49 గంటలు అంతకు మించి పని చేస్తున్న కార్మికుల శాతం మొత్తం కార్మిక వర్గ సంఖ్య తేల్చి చూస్తే అత్యధికంగా ఉన్న మొత్తం 170 దేశాలలో మన దేశం రెండవ స్థానంలో ఉన్నది. 49 గంటలు అంతకు మించి పని చేస్తున్న కార్మికుల శాతం భూటాన్‌లో 61.3 శాతంగా ఉంది. రెండవ స్థానంలో ఉన్న మన దేశంలో ఇది 51.4 శాతంగా ఉన్నది. కాబట్టి ప్రపంచంలోనే 49 గంటలకు మించి శ్రమ చేసే కార్మికులు అత్యధికంగా మన దేశంలో ఉన్నందుకు.. అదుపు లేకుండా వారి శ్రమను ఈ రకంగా దోచుకునేందుకు అవకాశం దక్కినందుకు కార్పొరేట్ యజమానులు, పెట్టుబడిదారులు పండుగ చేస్కోవాలి. కార్మికులు, ఉద్యోగులతో ఎక్కువ పని చేయించుకుని తక్కువ వేతనాలు ఇవ్వడంలో భారతీయ పెట్టుబడిదారులు అంతర్జాతీయంగా పోటీ ఇచ్చే స్థాయిలో ఉన్నారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకోవడానికి అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి బదులు కార్మికుల మీద చేసే వ్యయాన్ని తెగ్గోసే దగ్గరి మార్గాన్ని ఎంచుకున్నారు. పెట్టుబడిదారీ విధానం తొలి దశలో పెట్టుబడిదారీ వర్గం ఎంచుకున్న మార్గం ఇది. అదనపు విలువ పోగేసుకోవడానికి కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించుకునేవారు. ఈ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పంతొమ్మిదవ శతాబ్దం అంతా యూరప్, అమెరికా దేశాల్లో కార్మికవర్గం సమరశీల ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా రోజుకి 8 గంటల పని దినం అమలులోకి వచ్చింది. దీనితో పెట్టుబడిదారులు నికర అదనపు విలువకు బదులు సాపేక్ష అదనపు విలువ గడించడం మీద దృష్టి పెట్టారు. అంటే కార్మికుల జీతభత్యాలు పెంచకుండా వారి ఉత్పాదక శక్తిని పెంచే మార్గాన్ని ఎంచుకున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కార్మికుల ఉత్పాదకత రెట్టింపు అయ్యేలా చూశారు. జీతాలు, పని గంటలు పెంచకుండా కార్మికుల నుండి అదనపు ఉత్పత్తిని దోచుకోవడం మొదలు పెట్టారు. సాంకేతిక పరిజ్ఞానం-అదనపు పని గంటలు: అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించే పరిస్థితి లేకపోవడంతో పెట్టుబడిదారీ వర్గం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయించింది. భారత్ సహా వర్ధమాన దేశాలన్నింటా కార్మిక హక్కులను పరిరక్షించేందుకు ఉద్దేశించిన సంస్థాగత రక్షణలు బలహీనంగా ఉండడం, అవి కూడా మెజారిటీ కార్మిక వర్గానికి వర్తించే పరిస్థితి లేకపోవడంతో ఉమ్మడి బేరసారాల శక్తి బలహీనంగా ఉండడం మూలంగా కార్మిక వర్గానికి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ గంటలు పని చేయించుకునే వెసులుబాటు పెట్టుబడిదారులకు దక్కింది. ఈ కారణంతోనే భారత పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గం వారానికి 70 గంటలు, 90 గంటలు పని చెయ్యాలని పిలుపునిస్తూ దానికి దేశ ప్రయోజనాలు అన్న పైపై మెరుగులు అద్దుతూ ఉన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉత్పాదకత పెంచుకునే మార్గానికి అయ్యే వ్యయం కన్నా ఈ రకంగా కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ గంటలు పని చేయించుకోవడం లాభసాటి వ్యవహారం. వర్ధమాన దేశాల్లో ఉత్పత్తి క్రమంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తక్కువగా ఉండడానికి ఇదే మూల కారణం. మిగిలిన వర్ధమాన దేశాలతో పోలిస్తే భారతీయ పెట్టుబడిదారులు శాస్త్ర పరిశోధన, అభివృద్ధి రంగాల మీద పెట్టే ఖర్చు చాలా తక్కువ. గత ఒకటిన్నర దశాబ్ద కాలంలో కార్పొరేట్ రంగం పెట్టిన ఉత్పాదక పెట్టుబడులు తగ్గు ముఖం పట్టాయి.

యదార్థవాది తెలుగు దినపత్రిక


# ఆయన లేకపోతే తండేల్‌లే లేదు



అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. సెంకడాఫ్‌లో సినిమా కాస్తా స్లో ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే చివర 20 నిమిషాల సినిమాను తన దర్శకత్వంతో కట్టిపడేశాడు చందు మొండేటి. ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు. ఈ తండేల్ మూవీకి దేవిశ్రీ సాంగ్స్ బ్యాక్ బోన్‌గా నిలిచారు. ఈ మధ్య కాలంలో దేవిశ్రీ ఇచ్చిన బెస్ట్ సినిమా ఇదే. పుష్ప-2ను మించిన మ్యూజిక్ ఈ తండేల్‌కు దేవీ శ్రీ అందించాడు. ఈ సినిమా విడుదలకు ముందు వరకు దేవి శ్రీ ప్రసాద్‌పై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఈ సినిమాకు ఎందుకు దేవి శ్రీ ప్రసాద్‌ను తీసుకున్నారనే కామెంట్స్ తెర మీదకు వచ్చాయి. అయితే ప్రేమకథలకు దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చే మ్యూజిక్ మరో లేవల్లో ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. దీంతో దేవిశ్రీ అందించిన మ్యూజిక్ వేరే లెవల్‌లో ఉందని ఆయన లేకుంటే సినిమానే లేదని పలువురు పేర్కొంటున్నారు.

# అందాలతో వేడెక్కిస్తున్న మాళవిక శర్మ



మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది. అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది. మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# సినిమా

## ఇక తెరపైకి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ



నందమూరి బాలకృష్ణ వరుసగా సినిమాలు చేస్తూనే మొన్నటివరకు అన్ స్టాపబుల్ షో చేశారు. దీంతోపాటు తన తనయుడు మోక్షజ్ఞను వెండితెరకు పరిచయం చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఉన్న బాలయ్య తన కొడుకును స్టార్ హీరోగా తీర్చిదిద్దాలంటే తొలి సినిమాగా ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే యోచనలో ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో వర్మ ప్రశాంత్ వర్మతో సినిమా అని వార్తలు వచ్చినప్పటికీ అతను డబ్బులు భారీగా డిమాండ్ చేశాడని, తన అసిస్టెంట్ తో సినిమా చేయిస్తానని, తాను దర్శకత్వం వహించనని, కథను మాత్రమే ఇస్తానని... ఇలా అనేక రకాలుగా వ్యవహరించడంతో అతనిపై బాలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి రెండు పీకినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్ తాజాగా వచ్చింది. ప్రీ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకొని త్వరలోనే సెట్స్ పైకి అడుగుపెట్టబోతోంది. ప్రశాంత్ వర్మ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్శకత్వం వహించనున్నారని, బాలయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడాలనే ప్రయత్నాల్లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు నిర్మాత ఎవరు అనేది ఇంకా ఖరారు కాలేదు. ఆమె అయితే మోక్షజ్ఞ సరసన బాగుంటుందంటున్నారు మోక్షజ్ఞ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటిస్తుందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే శ్రీలీల వద్దని, మీనాక్షి చౌదరి అయితే బాగుంటుందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. గోట్, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో బ్లాక్ బస్టర్లను అందుకుందని, తను మోక్షజ్ఞ సరసన హీరోయిన్ అయితే వీరిద్దరి కాంబినేషన్ అదిరిపోతుందని అంటున్నారు. దీనికి సంబంధించిన ఓ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది. చాలామంది అభిమానులు మాత్రం హీరోయిన్ గా మీనాక్షి చౌదరినే ఖరారు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత రెండో సినిమాను కూడా బాలయ్య సిద్ధం చేసివుంచారు. అయితే దర్శకుడెవరనేది ఖరారు కాలేదు. వెంకీ అట్లూరి లేదంటే మాస్ సినిమా చేయించాలనుకుంటే బోయపాటి శ్రీనుతో చేయించే అవకాశం ఉందంటున్నారు.

## సమంత చాలా దురదుష్టవంతురాలు : శోభిత





యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తేండల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్కినేని లాంటి పెద్ద కుటుబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవంతురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.

## పెళ్లి చేసుకోకండి : థమన్



ఇప్పుడే సినిమాకు విన్నా.. సంగీత దర్శకుడు తమన్ పేరే వినబడుతోంది. మ్యాగ్జిమమ్ స్టార్ హీరోలందరి చిత్రాలకు తమన్ వాయిస్తున్నాడు. అంత బిజీగా ఉన్నా కూడా ఎప్పుడూ వర్క్ టెన్షన్‌ని తన ఫేస్‌లో కనబడనివ్వకుండా.. నవ్వుతూ ఉండే తమన్ తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో లైఫ్ స్టైల్, స్ట్రెస్ గురించి మాట్లాడాడు. అలాగే నేటి తరం గురించి మాట్లాడుతూ.. సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. తమన్ మాట్లాడుతూ.. 'ఇప్పుడు అమ్మాయిలు ఇండిపెండెట్ అయ్యారు.. ఒకరి మీద వాళ్లు బతకాలని అనుకోవడం లేదు.. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువైంది.. ఇన్‌స్టాగ్రాం వాడకం ఎక్కువైంది.. జనాల మైండ్ సెట్ మారింది.. కలిసి ఉండే ఆలోచనాధోరణి మారిపోయింది.. పెళ్లి చేసుకున్నా కూడా వెంటనే విడిపోతోన్నారు.. అందుకే నేను ఈ పెళ్లిళ్లు ఇప్పుడు వేస్ట్ అంటున్నాను.. నన్ను ఎవరైనా సలహా అడిగితే మాత్రం పెళ్లి వద్దు అనే అంటాను' అని చెప్పుకొచ్చాడు. మరోవైపు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి క్యాంపులకు తల సేమియా వ్యాధి గ్రస్తుల చికిత్స కోసం తమన్ ఫండ్ రైజింగ్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో తమన్ మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించనున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "లైఫ్ లో దేన్నైనా నిలబెట్టవచ్చు. ట్రస్ట్ ను నిలబెట్టడం చాలా కష్టం. ఎన్టీఆర్ గారు చంద్రబాబు గారు ఎంతోమందికి స్ఫూర్తివంతులు. వారు స్థాపించిన ట్రస్ట్ కార్యక్రమంలో నేను పార్టిసిపేట్ చేయడం గర్వంగా ఉంది. చంద్రబాబు నాయుడు గారి చేసిన అభివృద్ధి ఏంటో మనం చూశాం. ఫిబ్రవరి 15న విజయవాడ లో జరిగే ఈవెంట్ లో ఎన్టీఆర్ గారి ఉత్తమ పాటలు ఉంటాయి. మా టీమ్ మెంబర్స్ ప్రిపేర్ అవుతున్నాం" అని తమన్ అన్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.